19 ఏళ్ల వసంతం

మన నేటిధాత్రి వార్త దినపత్రిక అక్షర ప్రయాణం మొదలు పెట్టి
18 ఏళ్లు పూర్తి చేసుకొని 19 వసంతంలో అడుగిడుతున్న
శుభ సందర్భాన పాఠకులకు,ప్రకటన కర్తలకు,
శ్రేయోభిలాషులకు ధన్యవాదాలు
మీ ఆదరాభిమానాలు ఇలాగే కొనసాగాలని విజ్ఞప్తి.

-ఎడిటర్



# నేటిధాత్రి

CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES

Scan QR to hear and read this news in our Natidhatri

Thursday 28-03-2024 Vol: 19 Issue: 304 Pages : 10 Rs 6.00








Chief Editor
Katta Raghavendra Rao
9063524196, 9908658888


# Real Estate Boom in Andhra and Collapse in Telangana

- Positive wave for alliance in AP
- Real estate again in josh
- Now realtors looking at Amaravathi
- Down trend in Telangana
- Real estate is regaining its normal state in Andhra
- After elections perplexity prevailed on investments
- Real estate glory facing down ward trend in Telangna
- Progressive trend began in Andhra
- When will this business regain its normal stage in Telangana?
- Litigation problems raised to top level
- Watching and waiting is only option.
- No progress in sales even prices dropped
- People now relying on gold instead of land

HYDERABAD, NETIDHATHRI :

Is negative trend is going in Telangana for Real Estate business? When we observe ongoing trends looks like true for some extent. Since 2004 real estate business exhibited its progressive trend in Telangana region especially in the capital city Hyderabad. After the formation of separate state at a time this real boom touched the peak level. Especially the revolutionary changes in irrigation field brought by KCR, caused for well establishment of real estate business in the state. At a time land rates in Telangana increased abnormally. Within short period the land rates raised from thousands to lakhs and then to crores. Really speaking this upward trend even spread to rural areas. It is not exaggerate to say that the land rates crossed the gold rates! Simultaneously irrigation and real estate business rose with competing with each other. Villages also experienced the plots business which has not seen before. At one stage it became very difficult to purchase even one acre land. That was golden era for real estate business in the state. Unfortunately since six months it has been experiencing downward trend. Entire surrounding areas of Hyderabad turned into densely populated area. Now Hyderabad became IT hub and this caused realtors to construct big business and residential complexes even in the areas with full of rocks. Now everywhere skyscrapers spread in and outside the city. Banjara hills and Jubilee hills lost their real form and now transformed into concrete jungle. Real estate filed gradually spread towards Shamshabad, Serilimgampalli. Now these two areas merged in Hyderabad. At present it gradually is expanding towards Sangareddy.

It is not surprising that today it is highly impossible to get even singe yard of land. The city expansion is such a fast that today it is very difficult to purchase land at High Tech city. With the expansion of IT industry, now this business spread beyond High Tech city. If this trend continues, within short period it will become very difficult to get land in

2




# Real Estate Boom in Andhra and Collapse in Telangana



Chief Editor
Katta Raghavendra Rao
9063524196, 9908658888

city hamlet regions. Once there prevailed villages around the city. Now all of them got merged with Hyderabad. Now where ever you see all the areas filled with apartments. The fast growth of IT sector is the main reason for this expansion. Now pharmacy sector also has been expanding in surrounding areas creating boom for realtor business. With this people who fed up with life in concrete jungle began to show interest on own independent houses in villages. With this, Villa tread gradually expanded. With all these changing trends caused Hyderabad to expand up to 30 kilometres in surrounding areas. Like that all surrounding villages transformed like cities with well established facilities. Unfortunately since six months this progressive trend gradually reversed and now almost reached to its low level. Especially after Corona pandemic the IT field experienced up and downs which has its great impact on real estate business. This is the main reason for fall of real estate business. At present even well established companies also facing very difficult situation to get projects. Ultimately this impact transferred to employees when companies resort to take steps to reduce their staff. Not able to sustain with this adverse trends some companies have closed down. At the same time change of government in Telangana also has its adverse impact on realtor business. During this ten years period some irregularities took place in this real estate field. Unprecedented growth is the main reason for this. Number of common people deceived from some fake real estate companies. This is also one among the key reasons for the down fall of real estate business.

Number of companies created like mushrooms and began to cheat the people. They have deceived the people with their colourful business words. In previous two years number of such companies shut down their doors after collecting money from innocent people. All these incidents made the people to think twice before purchasing a fixed property. Some realtors constructed apartment after purchasing a land which is in litigation. Then they sold out such flats to innocent people. Later people who purchased such flats began to face problems. Now the new government concentrated on such fraudulent activities occurred in real estate business. With this the existence of large companies itself fell in trouble. The uncertain future caused the real estate business to face down ward trend. At the same time the political trends in Andhra Pradesh also began to change. After bifurcation real estate business in Andhra state had experienced boom and even crossed the level of business in Telangana. Along with Amaravathi, the prices of lands and fixed properties in Vijayawada and Gutur had shown abnormal increase. In 2019 under the leadership of Chadrababu Telugudesam government lost its power and YSRCP under the leadership of Jagan came into power. New Chief Minister Jagan announced three capitals for Andhra state as part of decentralisation of administration. Everyone expected the golden period for real estate business. Unfortunately entire business collapsed at a time. Nobody expected this reverse trend.

The three capital proposal remains in standstill caused fall of prices of land, which led to total collapse of real estate business. Even in Amaravathi the land rates fell to abnormal level. The transactions relating to land purchasing in the state stopped. There might be some chances for realtor business if Polavaram project completed. That has not happened. Looking at this situation, Chandrababu once gave one important statement. 'Previously the cost of ten acres of land in Telangana was equivalent to one acre land in Andhra. But now even if you sell hundred acres in Andhra you can't get even one acre of land in Telangana'. With this the people in Andhra state began to rethink themselves and realised the loss caused by Jagan government. Now it seems the political trends in Andhra state gradually changing in favour of alliance parties (TDP+Janasena+BJP). With this hopes are rising in favour of real estate business. In Telangana present situation is not favour to this field. Even in Karnataka real estate field now facing up and downs. Since five years real estate in Amaravathi continued to be in suspended animation. Now the situation is looking like to turn in favour of this business. With the indications from experts, the real estate business people slowly stepping towards Andhra state. From this year onwards in Telangana it looks like the problems may cause for irrigation sector also. There are some chances for getting losses in this business which have not seen in previous ten years. Thinking like that real estate business people now getting ready to sell their lands in Telagana even with small profits and wants to invest this amount in Andhra state. Let us see what will happens?

Scan QR to hear and read this news in our Natidhatri

19th ANNIVERSARY YEAR

www.netidhatri.com నిష్పక్షపాత వార్తల నిజరూపం నేటిధాత్రి Webportal YouTube

**19 ఏళ్ల వసంతం**

మన నేటిధాత్రి వార్త దినపత్రిక అక్షర ప్రయాణం మొదలు పెట్టి 18 ఏళ్లు పూర్తి చేసుకొని 19 వసంతంలో అడుగిడుతున్న శుభ సందర్భాన పాఠకులకు,ప్రకటన కర్తలకు, శ్రేయోభిలాషులకు ధన్యవాదాలు

మీ ఆదరాభిమానాలు ఇలాగే కొనసాగాలని విజ్ఞప్తి.

-ఎడిటర్

నిష్పక్షపాత వార్తల నిజరూపం

# నేటిధాత్రి®

CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి,చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

| గురువారం | 28-03-2024 | సంపుటి : 19 | సంచిక : 305 | పేజీలు : 3 | రూ॥ 6.00 |
|---|---|---|---|---|---|



## 'ప్రసాద్ రెడ్డి' తో పోటి పడలేం!

### కొండలాంటి 'పొంగులేటి'ని 'ఢీ' కొట్టలేం!





- బలమైన కాంగ్రెస్‌తో కలబడలేం
- 'ఖమ్మం'లో కారు ప్రయాణం కష్టమే
- 'ఖమ్మం'లో కమల వికాసం గగనమే
- ప్రతిపక్ష అభ్యర్థుల అంతరంగం
- టికెట్ వద్దని మొరపెట్టుకున్నాం
- పోటిలో ఉండాలని మాత్రమే బరిలో నిలిచాం
- చోద్యం చూడడానికి ప్రచారం చేస్తున్నాం
- 'ప్రసాద్ రెడ్డి' తో పోటి..పోషమ్మ గుడి ముందు పొట్టేలే

మీ 'నేటిధాత్రి' లో ఎక్స్ క్లూజివ్ గా..




# కార్యకర్తలే కంచుకోటలు!

- కాంగ్రెస్ గెలుపుకు వారధులు.
- సారధులెప్పుడూ నిమిత్తమాత్రులే.
- పదేళ్ళ ప్రాణాలు ఫణంగా పెట్టి నిలబడింది శ్రేణులే.
- తెలంగాణ ఇచ్చినా అధికారం కోసం కష్టపడ్డారు.
- అవకాశవాదులతో రాజకీయాలొద్దు!
- ద్వారాలు తెరిస్తే వచ్చేది వాళ్లే.
- పచ్చగున్న చోట చోటు వెతుక్కునేది వీళ్లే.
- స్వార్థపరులతో స్నేహాలు వద్దు!
- నాయకులతో పార్టీలు బలపడవు.
- శ్రేణులు బలంగా వున్నప్పుడే పార్టీలకు గెలుపు.
- నాయకుల తప్పులే పార్టీలకు శాపాలు.
- కష్టకాలంలో నిలబడేది శ్రేణులే.
- ఎవరు వున్నా, ఎవరు లేకపోయినా పార్టీని కాపాడేది కార్యకర్తలే.
- వచ్చిపోయేవారు తమ పనులు చక్కదిద్దుకునే వాళ్లే.
- నాయకులే బలవంతులైతే ఓటమి వుండదు.
- జనంలో పలుకుబడి ఒక్కటే గెలుపుకు మార్గం కాదు.
- పదేళ్ల తర్వాత అధికారం తెచ్చింది శ్రేణులే.
- ప్రచారంలలో కీలక భాగస్వామ్యం వారిదే.
- నాయకులెక్కడైనా నిమిత్త మాత్రులే.



చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేంద్రరావు
9063524196, 9908658888

**హైదరాబాద్, నేటిధాత్రి:**

ఇంటికొచ్చిన వాళ్లంతా ఇష్టులుకాదు..గడప తొక్కిన వాళ్లంతా బంధువులు కాదు. రాజకీయాలలో శాశ్వత మిత్రుల లేరు. శాశ్వత శత్రువులు లేరు. కాని కార్యక్తలు మాత్రమే హితులు. పార్టీకి పట్టుగొమ్మలు. వాళ్లే బంధువుల. వాళ్లే కంచుకోటలు.

మిగతా వార్తా 10 లో

ANNIVERSARY 19 YEAR
నేటిధాత్రి
19 ఏళ్ల వసంతం
మన నేటిధాత్రి వార్త దినపత్రిక అక్షర ప్రయాణం మొదలు పెట్టి
18 ఏళ్లు పూర్తి చేసుకొని 19 వసంతంలో అడుగిడుతున్న
శుభ సందర్భాన పాఠకులకు,ప్రకటన కర్తలకు,
శ్రేయోభిలాషులకు ధన్యవాదాలు
మీ ఆదరాభిమానాలు ఇలాగే కొనసాగాలని విజ్ఞప్తి.
-ఎడిటర్

నిష్పక్షపాతమైన వార్తల నిజరూపం

# నేటిధాత్రి ®

CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES

## ఢిల్లీ బయలుదేరిన సీఎం రేవంత్ రెడ్డి



హైదరాబాద్ , నేటిధాత్రి:
సీఎం రేవంత్ రెడ్డి బుధవారం ఢిల్లీ బయలుదేరి వెళ్లారు. రాష్ట్రంలో మిగిలిన 8 లోక్‌సభ స్థానాలకు నేడు అభ్యర్థులను ప్రకటించే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో అభ్యర్థుల తుది జాబితాపై అధిష్ఠానంతో చర్చలు జరగనున్నాయి. సీఎం వెంట డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి, కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి దీపాదాస్ మున్షీ తదితరులు వెళ్లారు.

గురువారం 28-03-2024 సంపుటి : 19 సంచిక : 305 పేజీలు : 4 రూ॥ 6.00

## నేతన్నల భిక్షాటన..

# కాంగ్రెస్ ప్రభుత్వం తీరుపై నిరసన



రాజన్న సిరిసిల్ల, నేటిధాత్రి:
కాంగ్రెస్ ప్రభుత్వం తీరుపై సిరిసిల్ల నేతన్నలు భగ్గుంమంటున్నారు. వస్త్ర పరిశ్రమ సంక్షోభ నివారణకు చర్యలు తీసుకోవడం లేదంటూ మండిపడు తున్నారు. ఈ మేరకు బుధవారం సీఐటీయూ ఆధ్వర్యంలో వాడవాడలా భిక్షాటన చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పవర్‌లూం వర్కర్స్ యూనియన్ సిరిసిల్ల జిల్లా కార్యదర్శి కోడం రమణ మాట్లాడారు. మూడు నెలల నుంచి మరమగ్గాలు బంద్ పెట్టడంతో కార్మికులంతా ఉపాధి కోల్పోయి రోడ్డున పడ్డారని ఆవేదన చెందారు.
వస్త్ర పరిశ్రమ సంక్షోభంపై పలుసార్లు మంత్రులు, ఎమ్మెల్యేలను కలిసి వినతి పత్రాలు సమర్పించినా ఫలితం లేదని వాపోయారు. పరిశ్రమలో యజమానులకు రావాల్సిన పెండింగ్ బకాయిలు 290కోట్లు విడుదల చేయక కాంగ్రెస్ ప్రభుత్వం ఇబ్బందులకు గురి చేస్తున్నదని ధ్వజమెత్తారు. పనిలేక కార్మికులంతా ఆకలితో అలమటిస్తున్నారని ఆవేదన చెందారు.
కార్మికుల దయనీయ పరిస్థితి చూసైనా వెంటనే చొరవ తీసుకోవాలని, బతుకమ్మ చీరల ఆర్డర్లు ఇచ్చి ఆదుకోవాలని డిమాండ్ చేశారు.
ఉపాధి కోల్పోయిన కార్మికుల కు రూ. పదివేల చొప్పున పరిహారం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో వార్పిన్ వర్కర్స్ యూనియన్ సిరిసిల్ల అధ్యక్షుడు సిరిమల్లె సత్యం, కుమ్మరి కుంట కిషన్, ఉడుత రవి, నక్క దేవదాస్, తదితరులు పాల్గొన్నారు.



# మొరిగే కుక్కలకు ఓటుతో సమాధానం చెప్పాలి





- రంజిత్‌రెడ్డి అంటే జనానికి ఏం తెలుసు
- ఆయనను ఎంపీగా గెలిపించాకనే ప్రజలకు పరిచయం
- కేవలం అధికారం, ఆస్తుల కోసమే కాంగ్రెస్‌లో చేరిక
- చేవెళ్ల ఎంపీ రంజిత్ రెడ్డి తీరుపై కూసీఆర్ విమర్శలు

హైదరాబాద్, నేటిధాత్రి:
ఈ లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేయను.. రాజకీయాల నుంచి తప్పుకుంటానని చెప్పిన చేవెళ్ల ఎంపీ రంజిత్ రెడ్డి.. కేవలం అధికారం, ఆస్తుల కోసమే బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. రంజిత్ రెడ్డికి బీఆర్ఎస్ పార్టీ టికెట్ ఇచ్చి గెలిపించుకున్న తర్వాతనే, ఆయన ఎవరో ప్రపంచానికి తెలిసిందన్నారు. చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మాజీ ఎమ్మెల్యేలతో కేటీఆర్ సమావేశమై, లోక్‌సభ ఎన్నికలపై చర్చించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. 2019లోనే ఆయన రాజకీయాల్లోకి వచ్చారు. అయినా కూడా ప్రతి కార్యకర్త కష్టపడి గెలిపించారని గుర్తు చేశారు. రంజిత్ రెడ్డికి రాజకీయంగా పార్టీలో అత్యధిక ప్రాధాన్యత ఇచ్చామన్నారు. నియోజకవర్గంలో కూడా ఆయనకు స్వేచ్ఛ ఇచ్చామని తెలిపారు. రంజిత్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీకి ద్రోహం చేశారు. పార్టీ సీనియర్ నాయకురాలు కవిత తన సోదరి అని చెప్పుకునే రంజిత్ రెడ్డి.. ఆమెను అరెస్టు చేసిన రోజే నవ్వుకుంటూ కాంగ్రెస్ పార్టీలో చేరిన స్వార్థపరుడు అని ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ పార్టీ శ్రేణులే కాదు.. తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి ఒక్కరు కూడా రంజిత్ రెడ్డికి పార్టీ ఏం తక్కువ చేసిందని, పార్టీకి మోసం చేసి వెళ్ళాడు అని చర్చించుకుంటున్నారని కేటీఆర్ తెలిపారు. గతంలో ఎన్నికలకు ముందు అప్పటి మాజీ ఎంపీ విశ్వేశ్వర్ రెడ్డి కూడా పార్టీ కన్నా తానే ఎక్కువ అనుకొని ఇతర పార్టీలోకి వెలితే ఫలితం ఏమైందో అందరికీ తెలుసు. ఒక పార్టీ కన్నా తానే పెద్ద అనే అహంకారం ఉన్న వ్యక్తులు రాజకీయాల్లో గెలవరు. అదే నిజమైతే దేశంలో పార్టీలు ఉండవు. స్వతంత్ర అభ్యర్థులే గెలుస్తారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రంజిత్ రెడ్డి మనసులు కలిసినంత మాత్రాన? మిలాఖత్ అయినంత మాత్రనా.. కాంగ్రెస్ బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు క్షేత్రస్థాయిలో కలిసిపోతాయనుకోవడం వారి రాజకీయ అజ్ఞానానికి నిదర్శనం. ఎంపీ ఎలక్షన్లో కాంగ్రెస్ పార్టీలో తీవ్రమైన అయోమయం నెలకొని ఉంది. చేవెళ్లలో కాంగ్రెస్ పార్టీకి కనీసం అభ్యర్థి కూడా దొరకలేదు. సొంతంగా అభ్యర్థి లేని కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల, మల్కాజిగిరి, సికింద్రాబాద్ నియోజకవర్గాల్లో గెలవడం అసాధ్యం అని కేటీఆర్ పేర్కొన్నారు. చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గం ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలతో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కీలక సమావేశం నిర్వహించారు. పార్లమెంట్ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలు, ప్రచారంలో ప్రస్తావించాల్సిన అంశాలపై రోజుకో నియోజకవర్గం నేతలతో మాట్లాడుతున్నారు. ఈ క్రమంలోనే ఇవాళ చేవెళ్ల పార్లమెంట్ పరిధిలోని నేతలతో సమావేశమయ్యారు. గత ఎన్నికల్లో చేవెళ్ల నుంచి విజయం సాధించిన రంజిత్ రెడ్డి ఈ మధ్య కాలంలోనే కాంగ్రెస్‌లో చేరారు. దీనిపై కేటీఆర్ ఘాటు వ్యాఖ్యలు చేశారు.
పార్టీ వీడిపోతున్న వారిని, ముఖ్యంగా ఎంపీ రంజిత్ రెడ్డిపై కేటీఆర్ తీవ్రవ విమర్శలు చేశారు. పార్టీ సీనియర్ నాయకురాలు తన సోదరి అని చెప్పుకుని కవితపైన కేంద్ర ప్రభుత్వ సంస్థలు సోదాల పేరుతో దాడి చేసి అరెస్టు చేసిన రోజే.. రంజిత్ రెడ్డి నవ్వుకుంటు పార్టీకి ద్రోహం చేసి కాంగ్రెస్‌లో చేరిన స్వార్థపరుడు. బిఆర్ఎస్ పార్టీ శ్రేణులే కాదు తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి ఒక్కరు కూడా రంజిత్ రెడ్డికి పార్టీ ఏం తక్కువ చేసిందని, పార్టీకి మోసం చేసి వెళ్ళారని చర్చించుకుంటున్నారని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రంజిత్ రెడ్డి మనుసులు కలిసినంత మాత్రాన మిలాఖత్ అయినంత మాత్రనా.. కాంగ్రెస్ బిఆర్ఎస్ శ్రేణులు క్షేత్రస్థాయిలో కలిసిపోతాయనుకోవడం వారి రాజకీయ అజ్ఞానానికి నిదర్శనం. ఎంపీ ఎలక్షన్‌లపై కాంగ్రెస్ పార్టీలో తీవ్రమైన అయోమయం నెలకొని ఉంది. చేవెళ్లలో కాంగ్రెస్ పార్టీకి కనీసం అభ్యర్థి కూడా దొరకలేదు. సొంతంగా అభ్యర్థి లేని కాంగ్రెస్ పార్టీ, చేవెళ్ల, మల్కాజిగిరి, సికింద్రాబాద్ నియోజకవర్గాల్లో గెలవడం అసాధ్యం. చేవెళ్ల నియోజకవర్గంలో 13న కెసిఆర్ బహిరంగ సభ ఉంటుంది. సామాజిక సమీకరణాల రీత్యా కాసాని జ్ఞానేశ్వర్ గెలుపు సులభం అవుతుంది. అని కేటీఆర్ విశ్వాసం వ్యక్తం చేశారు. కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజులతోపాటు బీసీల కోసం కొన్ని దశాబ్దాలుగా అండగా నిలబడిన వ్యక్తి అని అన్నారు. ఒకవైపు బీసీల కోసం పాటుపడుతూనే, మరోవైపు అన్ని సామాజిక వర్గాలను, మైనార్టీలను కలుపుకుపోయిన మంచి మనిషి, నాయకుడు కాసాని అంటు కితాబు ఇచ్చారు.

# ఎక్సైజ్ కానిస్టేబుళ్లకు శిక్షణ ఏదీ



- నియామక పత్రాలతోనే మభ్య పెడితే ఎలా
- మాజీ ఐపిఎస్, బీఆర్ఎస్ నేత ప్రవీణ్

హైదరాబాద్, నేటిధాత్రి:
కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్బీ స్టేడియంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతులమీదుగా ఆర్భాటంగా 614 మందికి ఎక్సైజ్ కానిస్టేబుళ్లకు నియామక పత్రాలు అందజేసిందని, కానీ 40 రోజులైనా వారిని ట్రెయినింగ్‌కు పిలువకపోవడంతో త్రిశంకు స్వర్గంలో కొట్టుమిట్టాడుతున్నారని బీఆర్ఎస్ కీలక నేత, నాగర్‌కర్నూల్ ఎంపీ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తన ఎక్స్ ఖాతాలో ఒక పోస్టు పెట్టారు. ఈ మేరకు నియామక పత్రం అందుకుని ట్రెయినింగ్ కోసం ఎదురుచూస్తున్న ఓ ఎక్సైజ్ కానిస్టేబుల్ రాసిన లేఖను ఆయన తన పోస్టుకు జత చేశారు. రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తన చేతిలో ఏమీ లేదని చెప్పినట్టుగా బాధితులు ఆవేదన చెందుతున్నారని తను ఎక్స్‌లో పోస్ట్ చేసిన లేఖలో ఉన్న అంశాన్ని ప్రస్తావించారు. రాష్ట్రంలో అసలు ప్రభుత్వం ఉన్నదా అని ప్రశ్నించారు. అది (ప్రభుత్వం) కనిపిస్తే దయచేసి దాని జాడ చెప్పిండంటూ వ్యంగ్య ధోరణిలో తన ఎక్స్ ఫాలోవర్స్‌ను కోరారు.

# మోడీ ధృతరాష్ట్ర కౌగిలి రాజకీయాలు!



నేటిధాత్రి, డెస్క్ :
ఎన్నికల సమయంలో ప్రతిపక్ష నేతలను అరెస్టు చేయడం వల్ల ప్రయోజనం ఉంటుందా అన్న అనుమా నాలు చాలామందికి ఉన్నాయి. ఎందుకంటే ఎపిలో, తెలంగాణలో ఏదో కేసుల్లో అందరినీ ఇరికించి ఏడ్పించినవారే. రేవంత్ రెడ్డిని కేసులో ఇరికించిన కెసిఆర్‌కు భంగపాటు తప్పలేదు. అలాగే జగన్ కూడా టిడిపి వారిని అరెస్ట్ చేయడమే లక్ష్యంగా ప్రభుత్వాన్ని నడిపారు. ఈ క్రమంలో రాజకీయాలను పరిశీలిస్తే కక్షసాధింపు రాజకీయాలను ప్రజలు సహించరని గుర్తించాలి. అక్రమాలు లేదా అన్యాయాలు జరిగితే అన్ని కేసులను ఒకే తరహాలో చూసి, వాటిపై చర్య తీసుకోవాలి. కేజ్రీవాల్ అరెస్ట, కవితల అరెస్ట్ మోడీ ప్రభుత్వానికి సాధారణంగానే కనిపించవచ్చు. కానీ ఇంతకన్నా ఘోరంగా ఉన్నాయనుకుంటున్న కేసుల్లో ఇడి రంగంలోకి దిగడం లేదు. ఎపిలో జగన్, తెలంగాణలో కెసిఆర్, అంతకుముందు చంద్రబాబుల అవినీతి విషయంలో పెద్దగా దర్యాప్తు సాగలేదు. అందుకే ప్రజలకు కేంద్రం దర్యాప్తులపై అనుమానాలు ఉన్నాయి.
తెలంగాణలో మోదీ పర్యటించిన రోజే కేసీఆర్ కుమార్తె కవితను ఢిల్లీ మద్యం కేసులో అరెస్టు చేశారు. సరిగ్గా వారం రోజులకు ప్రధాని భూటాన్‌లో ఉన్నప్పుడు ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌ను అరెస్టు చేశారు. కవిత అరెస్టుతో కేసీఆర్ ఆత్మరక్షణలో పడిపోయారు. ఇది కెసిఆర్ ఊహించివుండడు. ఇక కేజ్రీవాల్ అరెస్టు వల్ల వచ్చే రాజకీయ పర్యవసానాలను ఎదుర్కోవడానికి కూడా బిజెపి సిద్ధమై ఉండే వుంటుంది. అందుకే ఈ ఇద్దరి అరెస్ట్‌ను ప్రజలు పెద్దగా స్పందించడం లేదు. ఎందుకంటే ఇంతకన్నా ఎక్కువగా అక్రమాలు, అన్యాయాలు చేసిన వారిని వదిలి పిచ్చుకలపై పడ్డారన్న భావన ప్రజల్లో ఇప్పుడిప్పుడే చర్చ సాగుతోంది. అందువల్ల అవినీతికి సంబంధించిన ఎలాంటి కేసులైనా వదలకుండా ముందుకు సాగితేనే బిజెపి నిజాయితీ గురించి సానుకూలంగా స్పందిస్తారు. ఈసారి ఢిల్లీ ఎన్నికలు ఆరవ దశలో మే 25న నిర్ణయించారు. అంటే కేజ్రీవాల్ అరెస్టు జరిగిన రెండు నెలలకు ఢిల్లీలో ఎన్నికలు జరుగబోతున్నాయన్నమాట. ఢిల్లీలో పరిస్థితులను తనకు అనుకూలంగా మార్చుకోవడానికి ఈ మాత్రం సమయం చాలునని నరేంద్రమోదీ అంచనావేసుకుని ఉంటారని అనిపిస్తోంది. ఢిల్లీలో గత ఎన్నికల్లో ఏడుకు ఏడుసీట్లు గెలిచిన బీజేపీ ఈసారి ఆమ్ ఆద్మీ పార్టీ, కాంగ్రెస్ చేతులు కలపడంతో కొంత ఎదురు గాలి తప్పదని భావించి ఉంటుంది. కేజ్రీవాల్‌ను అరెస్టుచేయడం ద్వారా ఆప్‌ను పూర్తిగా అణచివేయాలన్న లక్ష్యం మోడీలో కనిపిస్తోంది. అంతెందుకు మోడీ తన హయాంలో ప్రాంతీయ పార్టీలను దగ్గరకు తీసుకోవడం, వాటిని తుదముట్టించడం అన్న యత్నాలు సాగుతున్నాయి. ఈ క్రమంలో మోడీ వల్ల ప్రజలకు అంతా మంచే జరిగితే ప్రజలు వీటిని పెద్దగా పట్టించుకోరు. అలాకాకుండా తన రాజకీయ ఎదుగుదలకు అడ్డంగా ఉన్న పార్టీలను మట్టుబెట్టి, ప్రజలను కూడా ధరలు ఇతరత్రా జిఎస్టీ లాంటి పన్నులుతో దెబ్బ తీయాలని చూస్తే ప్రజలకు కూడా ఎక్కడో ఒకచోట గట్టిగా దెబ్బకొడతారని బిజెపి గుర్తిస్తే మంచిది. అందుకే కేజ్రీవాల్ అరెస్ట్ తరవాత పరిశీలిస్తే ఢిల్లీ ఎన్నికల షెడ్యూలే కాదు, ఇతర రాష్ట్రాల్లోఎన్నికల తేదీలు కూడా బీజేపీ వ్యూహరచనకు అనుగుణంగా ఉన్నాయని గమనించవచ్చు. బీజేపీ పెద్దగా ప్రభావం చూపలేని తమిళనాడు, కేరళ ఎన్నికలు మొదటి రెండు దశల్లోనే ఎన్నికలను నిర్వహిస్తున్నారు. బీజేపీ తనకు అనుకూలంగా ఉన్న రాష్ట్రాల్లో ఎన్నికలను వివిధ దశల్లో చివరి వరకూ నిర్వహిస్తున్నారు. కాంగ్రెస్‌కూ, బీజేపీకీ మధ్య ముఖాముఖి పోటీ జరిగితే బీజేపీదే పై చేయి అవుతుందని మోదీ భావనగా కనిపిస్తోంది. అందుకే ప్రాంతీయ పార్టీలను దెబ్బతీస్తే కాంగ్రెస్ చచ్చిన పాము కనక దాని సంగతి తరవాత చూసుకో వచ్చన్న భావన ఉన్నట్లుగా కనిపిస్తోంది. తెలంగాణలో కొత్తగా అధికారంలోకి వచ్చిన రేవంత్ ప్రభుత్వాన్ని, గత బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఒకే గాటన కట్టి విమర్శలు చేయడం వల్ల కూడా బిజెపికి పెద్దగా లాభం ఉండదు. ఇక్కడ కవితను అరెస్ట్ చేయడం వల్ల బిఆర్ఎస్‌ను దెబ్బతీయడం జరగవచ్చు. కానీ అప్పుడే రేవంత్‌పై నిందలు వేస్తే మాత్రం ప్రజల్లో వ్యతిరేకత వస్తుందని బిజెపి గుర్తిస్తే మంచిది.



తెలంగాణలో ఇటీవలే అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ దూకుడును తట్టుకొని బీజేపీ ప్రభంజనం సృష్టించడం కూడా అంత సులువు కాదు. 17 సీట్లు గెలుస్తామని చెప్పడం అతిశయోక్తి కాక తప్పదు. మోదీ ఎంత బలవంతుడైనా స్థానిక నేతలు బలంగా లేకపోతే విజయం సాధించడం కష్టం. స్థానిక నాయకత్వం బలంగా లేకపోవడం కారణంగా తెలంగాణలో కనీసం 17మంది గట్టి నాయకులను తయారు చేసుకోలేక పోయారు. ఇతర పార్టీ నేతల్ని, వ్యాపారస్తుల్ని లాగి వారికి అప్పటికప్పుడే సీట్లు ఇవ్వడం చూస్తే దీనిని అర్థం చేసుకోవచ్చు. ఇక ఆంధ్రప్రదేశ్‌లోనూ బిజెపికి సొంతంగా బలం లేదు. అక్కడ పొత్తులో భాగంగా టిడిపి, జనసేన ఊపులో ఒకటి రెండు సీట్లు గెలిస్తే ఎక్కువే. ఆరు సీట్లకు పోటీ చేస్తున్న బీజేపీని తెలుగుదేశం గెలిపిస్తే తప్ప గట్టెక్కలేరు. కేరళలో కేంద్ర మంత్రులతో పోటీ చేయించినా ఖాతా తెరుస్తుందా అన్నది అనుమానమే. కర్ణాటకలో కూడా బీజేపీ గత ఎన్నికల్లో 28కి 26 సీట్లు గెలిచినా ఈసారి అన్నిసీట్లు గెలవడం సాధ్యపడదని ప్రచారం సాగుతోంది. అధికారం పోవడంతో మళ్లీ యడ్యూరప్పకు ప్రాధాన్యత పెంచారు. అలాగే గాలి జనార్దన్ రెడ్డి స్థాపించిన 'కల్యాణ రాజ్య ప్రగతి పక్ష' పార్టీ వల్ల బీజేపీకి వచ్చిన నష్టాన్ని దృష్టిలో ఉంచుకుని ఆయనను బీజేపీలో చేర్చుకోవల్సివచ్చింది. కాంగ్రెస్ బ్యాంకు ఖాతాలను స్తంభింపచేయడం, ప్రతిపక్ష పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులను, పార్టీ నేతలను అరెస్టు చేయడం, ప్రత్యర్థులపై ఏజెన్సీలను ప్రయోగించడం వంటి చర్యల ద్వారా తమ పార్టీ బలం పెంచుకోగలమని బీజేపీ నేతలు అనుకుంటే అది పొరపాటు కాగలదు. అక్రమార్కులను నిజంగానే లోపల వేస్తున్నదని గట్టిగా నమ్మిక వస్తే తప్ప బిజెపివన్నీ రాజకీయ ఎత్తుగడలుగానే ప్రజలు భావిస్తారు. అందువల్ల ఇలాంటి చర్యలకన్నా ప్రజలకు ఏం మంచి చేస్తే తమ వెంట ఉంటారో ఆలోచన చేస్తే మంచిది.

# పంటలు ఎండుతున్నా పట్టింపు ఏదీ


## మండిపడ్డ మాజీమంత్రి కొప్పుల



పెద్దపల్లి, నేటిధాత్రి:
నీళ్లు లేక పంటలు ఎండిపోతున్నా కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని మాజీ మంత్రి, పెద్దపలి బిఆర్ఎస్ ఎంపి అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులు రోడ్డెక్కి ఆందోళన చేస్తున్నా పట్టించుకోవడం లేదన్నారు. బుధవారం జిల్లాలోని పెద్దపల్లి మండలం చీకురాయి, భోజన్నపేట గ్రామాల మధ్య హుస్సేన్ మియా వాగు వెంట సాగునీరందక ఎండుతున్న పంట పొలాలను ఆయన పరిశీలించారు. చీకురాయి శివారులో ఎండుతున్న వరిపంటను చూసి రోదిస్తున్న రైతు ఆకుల వెంకటేష్‌ను ఓదార్యారు. రైతులతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చేతి కొచ్చిన పంటలు నీళ్లు లేక ఎండిపోతుంటే ప్రభుత్వం చోద్యం చూస్తుందన్నారు. తక్షణమే రైతులకు సాగు నీరు అందించి పంటలను కాపాడాలన్నారు. ఆయన వెంట బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్, పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి పలువురు నాయకులు, రైతులు ఉన్నారు.

# దానం నాగేందర్‌పై అనర్హత వేటు వేయాలి

## కాంగ్రెస్ నేత రాజు యాదవ్



హైదరాబాద్, నేటిధాత్రి:
దానం నాగేందర్‌కు ఎంపీ టికెట్ కేటాయించడంపై ఆ పార్టీ నేతలు, కార్యకర్తలు మొదటి నుంచి తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. తాజాగా ఆ పార్టీకి చెందిన మరోనేత దానంకు వ్యతిరేకంగా కోర్టులో కేసు వేయడం దుమారం రేపుతున్నది.కాంగ్రెస్ పార్టీ సికింద్రాబాద్ ఎంపీ టికెట్ దానం నాగేందర్‌కు ఇవ్వడంపై కాంగ్రెస్ నేత రాజు యాదవ్ దానంపై విమర్శలు గుప్పించారు. బలమైన నేత అనుకుని టికెట్ ఇచ్చారు.
నా దృష్టిలో ఆయన బలమైన నేత కాదు అని ఆరోపించారు. పార్టీలు మారి వచ్చిన నేత రేపు గెలిస్తే పార్టీ మారడు అని గ్యారంటీ లేదన్నారు. ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయకుండా ఎంపీ టికెట్ ఎలా తీసు కుంటాడు? కాంగ్రెస్ హై కమాండ్ టికెట్ ఇచ్చింది కాబట్టి మేము వ్యతిరేకించడం లేదన్నారు. ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి ఎంపీగా పోటీ చేయాలని డిమాండ్ చేశారు. దానంపై అనర్హత వేటు వేయాలని డిమాండ్ చేస్తూ ముందు స్పీకర్ కి ఫిర్యాదు చేసినట్లు ఆయన తెలిపారు. ఆయన చర్య తీసుకోలేదు కాబట్టి హైకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేశానని రాజు యాదవ్ తెలిపారు. దానం నాగేందర్ ఇలా పోటీ చేస్తే గెలవడు. ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి పోటీ చేస్తే గెలుస్తాడని చెప్పారు. దానం కోవర్ట్ కాదు అనిపించుకోవాలి అంటే ఆయన రాజీనామా చేసి పోటీ చేయాలి. లేందంటే దానం నాగేందర్‌ను మేము కోవర్టుగా భావిస్తామన్నారు.

నేటిధాత్రి
జిల్లాల అనుబంధం
28-03-2024 గురువారం

## సంగారెడ్డి జిల్లాలో పెళ్లి బృందం ట్రాక్టర్ బోల్తా.. ముగ్గురు మృతి

**సంగారెడ్డి, నేటిధాత్రి:** సంగారెడ్డి జిల్లాలో ఘోర ప్రమాదం జరిగింది. ఆందోల్ మండలం మన్సాన్‌పల్లి శివారులో పెళ్లి బృందంతో వెళ్తున్న ఓ ట్రాక్టర్ ప్రమాదవశాత్తు బోల్తా పడింది. ఈ ప్రమాదంలో అక్కడికక్కడే ముగ్గురు ప్రాణాలు కోల్పోగా, మరో 20 మందికి పైగా తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు, స్థానికులు ఘటనాస్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం జోగిపేట ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. మృతదేహాలను స్వాధీనం చేసుకున్నారు. మృతుల నివాసాల్లో విషాదఛాయలు అలుముకున్నాయి. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.




## నీటి చెత్తతో నిండిపోయిన మోరి, పట్టించుకోని అధికారులు

**చందుర్తి, నేటిధాత్రి:**
రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలం మల్యాల గ్రామంలోని స్థానిక బస్టాండ్ ఆవరణలో మురికి నీళ్లతో చెత్తతో నిండిపోయిన మోరి గ్రామపంచాయతీ సిబ్బంది పట్టించుకోకపోవడం వల్లనే మోరి నిండిపోయి చెత్తాచెదారం తయారైందని గ్రామస్తులు అంటున్నారు దీనివల్ల దోమలు తయారై జైరాల వస్తున్నాయని వారు తెలిపారు ఇప్పటికైనా ఈ మోరిని గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారి పట్టించుకోని మోరిని శుద్ధి చేయించినట్టయితే ఎటువంటి వాసన దోమలు ఉండవని గ్రామస్తులు తెలుపుతున్నారు అతి తొందరలో దీని పని పూర్తి చేయాలని స్థానికులు కోరుకుంటున్నారు.





# పల్స్ హాస్పిటల్‌లో అరుదైన ఆపరేషన్

♦11 ఏళ్ల చిన్నారి కడుపులోంచి వెంట్రుకలు వెలికితీత

**ఖమ్మం, నేటిధాత్రి:**
నగరంలోని పల్స్ ఆసుపత్రిలో పదకొండేళ్ల చిన్నారికి అరుదైన ఆపరేషన్ నిర్వహించారు. బాలిక కడుపులో నెలల తరబడి పేరుకుపోయి సుమారు 25 సెంటీ మీటర్ల పొడవు, 10 సెంటీ మీటర్ల వెడల్పు తో జీర్ణాశయానికి అడ్డుగా ఉన్న వెంట్రుకలను తొలగించారు. ఆసుపత్రి నిర్వాహకులు డాక్టర్ అన్వర్ తెలపిన మేరకు.. 11 ఏళ్ల అమ్మాయి శరణీ గత కొన్ని నెలలుగా కడుపు నొప్పితో బాధపడుతోంది. పలు ఆసుపత్రులు తిరిగి చికిత్స తీసుకుంటున్నా.. నొప్పి మాత్రం తగ్గడం లేదు. దీంతో ఆ పాప తల్లిదండ్రులు తమ ఆసుపత్రికి రాగా.. తాను క్షుణ్ణంగా పరీక్షించి.. పాప వ్యక్తిగత వివరాలు తెలుసుకోవడం జరిగిందన్నారు. అప్పుడప్పుడు పాప వెంట్రుకలు నోట్లో పెట్టుకుని నమలటం చూశామని చెప్పడంతో పరీక్షలు నిర్వహించగా.. జీర్ణకోశంలో అడ్డుందని గుర్తించాము.. వెంటనే తమ సహచర వైద్యుడు డాక్టర్ ఆనంద్ గౌడ్ పాప తల్లిదండ్రులకు పరిస్థితి వివరించి ఆపరేషన్ చేశారు. పాప కడుపులో దాదాపు 25%ఎఎ% పొడవు 10%ఎఎ% వెడల్పు చొప్పున వెంట్రుకలు చుట్టుకుని ఆహారాన్ని లోనికి పోనీయకుండా.. అడ్డుగా ఉన్న వెంట్రుకలు తొలగించారు. ఇప్పుడు పాప ఆరోగ్యంగా ఉందని.. క్రమేపి కోలుకుంటున్నట్లు వెల్లడించారు. వెంట్రుకలు తినటం అనేది ఒక జబ్బు.. దీనిని ట్రైకోఫేజియా అంటారని డాక్టర్ అన్వర్ తెలిపారు. మానసిక సమస్యల కారణంగా ఈ జబ్బు వస్తుందని ఆయన పేర్కొన్నారు. నెలల తరబడి కడుపులో వెంట్రుకలు పేరుకుపోవడాన్ని ట్రైకోబెజర్ అంటారని వివరించారు.

## నేడు మల్యాల గ్రామంలో శ్రీ భక్తాంజనేయ స్వామి ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం


**చందుర్తి, నేటిధాత్రి:**
రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలం మల్యాల గ్రామ బస్టాండ్ ఆవరణలో కొన్ని ఏళ్లనాటి గుడి భక్తుల కృషి వల్ల ఇటుక కట్టడాలతో దేవాలయంగా తయారైంది. కానీ ఏళ్ల కిందట ప్రతిష్ట చేసిన మూల విరాట విగ్రహం అభివృద్ధికి నోచుకోకుండా పోయింది గత కొద్ది రోజుల క్రితం ఆలయాన్ని అభివృద్ధి చేయాలనే సంకల్పంతో స్వామి వారి భక్తులు హనుమాన్ దీక్ష సమయంలో గ్రామంలో తిరిగి నిది సేకరణ చేసి బయట వున్న మూల విరాట విగ్రహాన్ని వేధ మంత్రార్చనలతో గుడి లోపల విగ్రహాల , నవగ్రహాలు విగ్రహ ప్రతిష్ట గ్రామస్తులు పనులు ప్రారంభించినారు బుధవారం తోరణారాధరణ, అగ్ని ప్రతిష్ట మూలమూర్తుల హోమం, నిత్య పూర్ణహుతి, వాస్తు ఆరాధన వాస్తు



హోమం పర్వ అగ్నికరణం నిత్య హోమం వేద పండితుల చేత ఘనంగా నిర్వహించారు. గురువారం నిత్యాహోమం ధర్పణాన్వాసం, మహా పూర్ణహుతి, నేత్రోన్మీలివం, మహా కుంభాభి శేకం, విగ్రహ ప్రతిష్ట ప్రాణప్రతిష్ఠ, ప్రథమ దర్శనం, ఆలయ భలిహారణం గ్రామ భలిహారణం మజమానుల మహాదాశీర్వాదం మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం ఉంటుందని కాబట్టి ప్రతి ఒక్కరు హాజరై దైవ కృపకు పాత్రుడు కావాలని కోరారు

## అప్పుల బాధతో మిర్చి రైతు ఆత్మహత్య

**నల్లబెల్లి, నేటిధాత్రి:**
అప్పుల బాధ భరించలేక క్రిమిసంహారకమందు తాగి మిర్చి రైతు ఆత్మహత్య చేసుకున్న సంఘటన వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలంలో చోటుచేసుకుంది వివరాల్లోకి వెళ్తే మండలంలోని ఆసరవెల్లి గ్రామంలో నునావత్ నవీన్ (27) అనే యువకుడు ఊరిలో తనకున్న ఎకరం భూమిలో వ్యవసాయం చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు మరో 3ఎకరాల భూమిని కౌలుకు తీసుకొని అందులో మిర్చి పంట వేసినాడు పంట పెట్టుబడి కోసం 5 లక్షల రూపాయలు అప్పు చేసి వ్యవసాయం చేయగా మిర్చి పంటకు తామర పురుగు సోకి సరియైన దిగుబడి రాక అలాగే వచ్చిన పంటకు కాస్త మార్కెట్లో ధర లేకపోవడంతో తెచ్చిన అప్పులను ఎలా తీర్చాలని మనస్తాపం చెంది గత వారం రోజుల క్రితం తన ఇంట్లో ఎవరు లేని సమయంలో క్రిమిసంహారక మందు తాగగా అది గమనించిన కుటుంబ సభ్యులు హుటాహుటిన నర్సంపేట లోని ప్రైవేటు ఆసుపత్రికి తీసుకువెళ్లగా చికిత్స పొందుతూ మంగళవారం అర్ధరాత్రి మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు మృతునికి భార్య, కుమారుడు, కూతురు ఉన్నారు. మృతుని భార్య కల్పన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని




దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రామారావు పేర్కొన్నారు.

## శ్రీ నాగులమ్మ కు ప్రత్యేక అభిషేకాలు

▶▶అభిషేకాలు నిర్వహించిన ఆలయ ప్రధాన పూజారి బాడిశ రామకృష్ణ స్వామీజీ

**మంగపేట, నేటిధాత్రి:**
మంగపేట మండలం వాగొడ్డు గూడెం గ్రామం లో వెలిసిన శ్రీ నాగులమ్మ అమ్మవారికి సుంకు పండగ లో భాగం గా రెండోవ రోజైన బుధవారం ఉదయం శ్రీనాగులమ్మ మూల విరాట్ కు బాడిశ రామకృష్ణ స్వామీజీ పూజలు నిర్వహించి,వివిధ దళాలతో, పుష్పాలతో, పసుపు,కుంకుమ,తేనె మరియు గోదావరి పవిత్ర జలాలతో అభిషేకాలు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణం లో ఉన్న సమ్మక్క సారక్క ,పగిడిద్దరాజు,ఘుడికమారాజు,ఎర్రమ్మ,కంఖ నాగుల గద్దెల వద్ద పూజారులు ,వడ్డెలు డోలు వాయిద్యాల నడుమ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీ నాగులమ్మ అమ్మవారికి సంబంధించిన ఏల్పుల జెండాలను అలంకరించి, ధూపాన్ని వేసి,జలకం పూజారి మడకం లక్ష్మయ్య జలకం జల్లుతూ పూజలు నిర్వహించారు. అనంతరం ఏల్పుల జెండా లను అమ్మవారి ఆలయం చుట్టూ ప్రదక్షిణ చేసి గద్దె





వద్ద వడ్డెలు ,అర్తిబిడ్డల సారకలు(డోళ్లు) తో ఆడించారు. అంతకు ముందు రోజు రాత్రి 3 గంటల సమయం లో(తెల్లవారితే బుధవారం) మండే మెలుగు కార్యక్రమాన్ని పూజారులు వడ్డెలు నిర్వహించారు. పూజా కార్యక్రమాలను ఆలయ ప్రధాన పూజారి బాడిశ రామకృష్ణ స్వామిజీ ఆధ్వర్యం లో నిర్వహించగా,పూజారులు ,వడ్డెలు బాడిశ నాగరమేష్,మడకం లక్ష్మయ్య,సోడి సత్యం ,మూయబోయిన శివ,కుర్సం పుల్లయ్య,ఈసం సమ్మక్క,కోర్స శ్రీకాంత్,చౌలం భవానీ,కట్టం సమ్మక్క,తుర్స చిన్నాబ్బాయి,సోడి శ్రీను,ఇర్ప రామకృష్ణ,కొమరం ధనలక్ష్మి,కొమరం పాపరావు,ఆదివాసీ కుల పెద్దలు కుర్సం విష్ణు మూర్తి,మడకం రాజేశ్వర్ రావు,కోర్స ముసలయ్య,కారం సాంబయ్య,మడకం రమేష్,కుర్సం నరేష్ తదితరులు పాల్గొన్నారు

## ఆలయ పునఃనిర్మాణ పనులను ప్రారం భించిన వడ్డేపల్లి రాజేశ్వర్ రావు

**కూకట్పల్లి, నేటిధాత్రి:**
బుధవారం బాలానగర్ డివిజన్ లోని రాజు కాలనీ లో గల ప్రసన్న ఆంజనేయస్వామి దేవాలయం,దుర్గ మాతా ఆలయ పునః నిర్మాణ మ హోత్సవంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వర్ రావు పాల్గొని ప్రసన్న ఆంజనేయునికి ప్ర త్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వేదపండితుల ఆధ్వర్యం లో దేవాలయ నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ%%% దేవాలయా లు మానసిక ప్రశాంత నిలయాలని అన్నారు. ఆలయానికి తన వంతు సహకారం అందిస్తాని తెలిపా రు. ఆలయ నిర్మాణం త్వరగా జరిగే లా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్టేట్ కౌన్సిల్



మెంబ ర్ సురేందర్ రెడ్డి,జిల్లా ఉపా ధ్యక్షు లు శంకర్ రెడ్డి,కంటెస్టెడ్ కార్పొరేటర్ నర్సి రెడ్డి, డివిజన్ అధ్యక్షులు రమేష్,డివిజన్ కార్యదర్శులు లక్ష్మణ్,వెంకటసేనా రెడ్డి, మహిళా మోర్చా నాయకురాలు శివరం జని,సూర్య ప్రకాష్రెడ్డి,చం ద్రప్రకాశ్ రెడ్డి,ఆలయ కమిటీ సభ్యులు,నాయ కులు,కార్యక్రమాన్ని మహిళా నాయ కురాళు ,,కా లనీవాసులు తదితరుసలు పాల్గొ న్నారు.

## గత ప్రభుత్వం నిర్లక్ష్యం వల్లే రైతులకు సాగు నీరు అందనీ పరిస్థితి ఏర్పడింది!!

➤తలాపున గోదావరి ఉన్న ఈ ప్రాంత రైతాంగానికి నీరు అందించే ప్రయత్నం చేయలేదు,!!
➤వెంనూర్ పంప్ హౌస్ వాల్ ను ప్రారంబించిన ప్రభుత్వ విప్ అడ్లూరీ లక్ష్మణ్ కుమార్!!

**ధర్మపురి, నేటిధాత్రి:**
జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజక వర్గం గత ప్రభుత్వం నిర్లక్ష్యం వల్లే రైతులకు సాగు నీరు అందనీ పరిస్థితి ఏర్పడింది అని, తలాపున గోదావరి ఉన్న ఈ ప్రాంత రైతాంగానికి నీరు అందించే ప్రయత్నం చేయలేదు,అని వెంనూర్ పంప్ హౌస్ వాల్ ను ప్రారంబించిన సందర్భంగా ప్రభుత్వ విప్ ధర్మపురి శాసన సభ్యులు అడ్లూరీ లక్ష్మన్ కుమార్ అన్నారు,దర్మారం మండలంలోని రైతులకు సాగు నీరు అందించే వేమునుర్ పంప్ హౌజ్ కి సంబందించిన వాల్ నీ బుధవారం రోజున ప్రభుత్వ విప్ ధర్మపురి శాసన సభ్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మండల నాయకులు,రైతులతో కలిసి ప్రారంభించారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ,గత ప్రభుత్వంలో ఉన్న నాయకులు పంప్ హౌజ్ మోటార్లు పాడైన అట్టి విషయం చెప్పకుండా,వాటికి మరమ్మతులు చేయకుండా రైతులను ప్రలోభపెట్టడం జరిగిందని,నియోజకవర్గ ప్రాంత రైతులకు సాగు నీరు అందించే విషయంలో ఇటీవలే ముఖ్యమంత్రి గారిని కలిసి రైతులు ఎదుర్కొంటున్న సమస్యల్ని ఇక్కడి పరిస్థితిని వివరించగా వెంటనే ముఖ్యమంత్రి సంబంధిత మంత్రి గారి ద్వారా ఇరిగేషన్ అధికారులకు నీటి విడుదల చేయాలని ఆదేశాలు జారీ చేయడం జరిగిందని,గత ప్రభుత్వంలో మంత్రిగా ఉన్న కొప్పుల ఈశ్వర్ ఇప్పుడు ప్రెస్ మిట్లు పెట్టి సాగు నీరు లేక పంట పొలాలు ఎండిపోతున్నాయి , ప్రభుత్వం మీద బురద జల్లే ప్రయత్నం చేయడం



జరుగుతుందని,తలాపున గోదావరి ఉన్న ఈ ప్రాంత రైతాంగానికి నీరు అందించే ప్రయత్నం చేయలేదని, ఇదంతా గత ప్రభుత్వాల నిర్లక్ష్యము కాదా అని,2016 లో స్వయంగా ముఖ్యమంత్రి ధర్మపురి నియోజక వర్గంలో పత్తిపాక రిజర్వాయర్ నీ ఏర్పాటు చేసి ఉమ్మడి వెల్గటూర్,ధర్మారం మండలాలకు సాగు నీటినీ అందిస్తానని ప్రకటించడం జరిగిందనీ,ఇప్పుడు ఆ రిజర్వాయర్ ఎక్కడ పోయిందని,త్వరలోనే ఇరిగేషన్ మంత్రి ని ఈ ప్రాంతానికి తీసుకువచ్చి ఈ ప్రాంత రైతులకు సాగు నీరు అందించే విషయంలో శాశ్వత పరిష్కారం చూపిస్తామని ఈ సంధర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు,కార్యకర్తలు,రైతుకు తదితరులు పాల్గొన్నారు

## కారు బైక్ ఢీకొని ఇద్దరికీ గాయాలు,



**నిజాంపేట, నేటిధాత్రి:**
కారు బైక్ ఢీకొని ద్విచక్ర వాహనదారులకు గాయాలైన సంఘటన నిజాంపేట మండలం లో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే బుధవారం రోజున మండల పరిధిలోని నందగోకుల్ గ్రామానికి చెందిన మ్యాదరి కరుణాకర్, చౌడ స్వామి ఇద్దరు కలిసి %టూ 15 జుఎ% 6973 నంబర్ గల ద్విచక్ర వాహనంపై రామాయంపేట వైపు వెళ్తుండగా నిజాంపేట మండల శివారులోని చల్మెడ కమాన్ వద్ద చేగుంట నుండి సిద్దిపేటకు వెళ్తున్న కారు ఢీకొని ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులను 108 వాహనంలో రామాయంపేట ప్రభుత్వ తరలించగా మ్యాదరి కరుణాకర్ మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ ఆసుపత్రికి తరలించారు. సమాచారం తెలుసుకున్న నిజాంపేట పోలీసులు ఘటన స్థలాన్ని చేరుకొని విచారణ చేపట్టారు.

## ప్రపంచ రంగస్థలం దినోత్సవం సందర్భంగా కళాకారులకు సన్మానం




**చందుర్తి, నేటిదాత్రి:**
ప్రపంచ రంగ స్థల దినోత్సవం పురస్కరి ంచుకొని చందుర్తి మండల కళాకారు లకు బుధవారం జిల్లా కళాబృందం ఆధ్వర్యంలో చందుర్తి మండలం మల్యాల గ్రామానికి చెందిన పిట్ల రాములును చిరు సన్మానం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మా కళాకారులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకొని నెలవారి పింఛను అమలు చేయాలని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో చందుర్తి మండల అధ్యక్షుడు దొంగరి లక్ష్మీరాజం, తూమ్ ముకుందం, కల్లెడ నర్సయ్య, అర్సం రాజయ్య, చందనపు మురళి, పత్తిపాక మల్లయ్య, రామన్నపేట లక్ష్మీరాజం, ఎన్నం రాములు రుద్రంగి కళాకారుడు గుగ్గిళ్ళ దేవయ్య తదితరులు పాల్గొన్నారు.

నేటిధాత్రి
వరంగల్ హన్మకొండ
28-03-2024 గురువారం



# హసన్ పర్తి రహదారి ఎల్లమ్మ గుడి దగ్గర ఘోర ప్రమాదం

**హసన్ పర్తి, నేటిధాత్రి:** కరీంనగర్ హన్మకొండ జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది హసన్ పర్తి బస్టాండ్ సమీపంలోని ఎల్లమ్మ టెంపుల్ దగ్గర అర్ధరాత్రి ఎదురెదురుగా రెండు లారీలు ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో ఒకరు మృతి చెందగా మరొకరికి తీవ్ర గాయాలయ్యాయి ఈ లారీ డ్రైవర్ బానోత్ మోహన్ 40 సం.. లంబాడా కులానికి చెందిన వ్యక్తి మటంపల్లి మండల్ సూర్యాపేటకు చెందినవాడు కాగా, మరొక లారీ డ్రైవర్ గడెం మనోహర్ తండ్రి సుక్కు 40సం.. లంబాడా కులానికి చెందిన వ్యక్తి మంచిర్యాల జిల్లా



అని హసన్ పర్తి సి ఐ తెలిపారు.



# అక్రమ తవ్వకాలు అంటూ... వచ్చిన వార్త కథనంపై బాలానందం వివరణ

- రెవెన్యూ శాఖ వారు మార్కింగ్ ఇచ్చిన మేరకే తవ్వకాలు.
- మైనింగ్ పర్మిషన్ తోనే మట్టి తవ్వకాలు చేపడుతున్నాం.
- మా అనుమతి లేకుండా ఎమ్మెల్యే పేరు చెప్పి మట్టిని తీసుకెళ్లారు.

**హసన్ పర్తి, నేటిధాత్రి:**
వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 65 వ డివిజన్ లోని దేవన్న పేటలో గల పెండారి గుట్ట మట్టిని డోజర్ ద్వారా టిప్పర్ లో అక్రమంగా తరలిస్తున్నారని వచ్చిన వార్త కథనాల నేపథ్యంలో అక్కడ పని చేపిస్తున్న కాంట్రాక్టర్ బాలానందం స్పందించి మేము దొంగతనంగా, అక్రమంగా మట్టిని తరలించడం లేదని, మైనింగ్ పర్మిషన్ తీసుకుని మట్టిని తరలించడం జరుగుతుందని అన్నారు. ఇది కేవలం ఎల్ షేప్ లోనే తీయడం జరుగుతుందని. మొత్తం గుట్టను తీయడం లేదని గుట్ట మట్టి మొత్తం తీస్తున్నారని అసత్య ప్రచారం చేస్తున్నారని అన్నారు. ఈ నెల 11 న పర్మిషన్ లెటర్ వస్తే 12 వ తేదీ నుంచి పని ప్రారంభించామని ఇది కుడా మార్చి 31 వరకే అనుమతి ఉందని తెలిపారు. రెవెన్యు శాఖ వారు ఇచ్చిన మార్కింగ్ మేరకే తవ్వకాలు చేపట్టినట్లు, నియోజక వర్గ ఎమ్మెల్యే కి కూడా ఈ పర్మిషన్ లెటర్ అంద చేసామని తెలిపారు. అంతేకాకుండా వారి ప్రమేయం లేకుండా స్థానికులు కొందరు ఎమ్మెల్యే గారి పేరు చెప్పి మట్టిని తీసుకు పోయారని వార్తల్లో పేర్కొన్నట్లు మేము ఎక్కడా అక్రమాలకు పాల్పడలేదని, పేపర్ లో వచ్చిన విషయంపై మానసికంగా కృంగి పోయామని వాపోయారు.

**స్థానిక తహశీల్దార్ తో వాస్తవాలు తెలుసుకున్న నేటి ధాత్రి రిపోర్టర్**

సదరు కాంట్రాక్టర్ తెలిపిన అంశాలపై వాస్త వాస్తవాల నిమిత్తం హసన్ పర్తి మండల తహశీల్దార్ ను ఫోన్ ద్వారా వివరణ కోరగా అది నిజమేనని వారికి పర్మిషన్ ఉత్తర్వులు ఉన్నాయని తెలియజేశారు.

# ఎంబీబీఎస్ ఫలితాలలో ఆర్టీసీ కండక్టర్ కుమార్తె ఉత్తీర్ణత

**నర్సంపేట, నేటిధాత్రి:**
మంగళవారం వెలుబడిన ఎంబీబీఎస్ ఫలితాలలో ఆర్టీసీ నర్సంపేట డిపోకి చెందిన కండక్టర్ తాటికొండ యాదయ్య కుమార్తె తాటికొండ శృతి ఉత్తీర్ణత సాధించినట్లు కాంగ్రెస్ అధికార పార్టీ యూనియన్ ఐఎన్ టీయూసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ (ఎస్ డబ్ల్యూయూ) డిపో నాయకుడు గొలనకొండ వేణు బుధవారం మీడియాకు తెలిపారు. సిద్దిపేట జిల్లా గజ్వేల్ లోని ఆర్.వి.ఎం. మెడికల్ కళాశాలలో కండక్టర్ యాదయ్య కుమార్తె శృతి వైద్య విద్యనభ్యసిస్తూ ఎంబీబీఎస్ ఇటీవలె పూర్తి చేసింది. మంగళవారం వెలుబడిన ఎంబీబీఎస్ ఫలితాలలో ఆమె ఉత్తీర్ణత సాధించారు. డాక్టర్ వృత్తి అంటే ఎంతో ఇష్టమని, నాన్న యాదయ్య ఆర్టీసీలో ఎంతో కష్టపడి ఉద్యోగం చేస్తూ నన్ను వైద్యవృత్తి వైపు ప్రోత్సహించి చదివిస్తున్నారని, జీవితంలో మరిన్ని పై



చదువులు చదివి పేదలకు వైద్యం అందించడమే ధ్యేయమని ఆమె అన్నారు. కుమార్తె శృతి ఎంబీబీఎస్ పూర్తి చేయడం పట్ల తల్లిదండ్రులు యాదయ్య, జ్యోతి సంతోషం వ్యక్తం చేశారు. వారిద్దరికి డిపో ఉద్యోగులు ప్రశంసలు తెలియజేస్తూ అభినందించారు.

# వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే రేవూరి

**నర్సంపేట, నేటిధాత్రి:**
దుగ్గొండి మండలం కేశవాపురం గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో శ్రీ వెంకటేశ్వర స్వామి వారి అష్టాదశ బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం జరిగిన ఆసనం, మహా పూర్ణాహుతి, చక్రస్థానము కార్యక్రమాలలో నర్సంపేట మాజీ, ప్రస్తుత పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి తన కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొన్నారు. దేవాలయంలో ప్రత్యేక పూజలు



నిర్వహించారు.

# వరంగల్ పార్లమెంటు భూపాలపల్లి నియోజకవర్గ కోఆర్డినేటర్ గా వీడిదినేని అశోక్

**గణపురం, నేటిధాత్రి:**
గణపురం మండలం బుద్ధారం గ్రామం నుండి జరగనున్న పార్లమెంట్ ఎన్నికలు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలుపు పొందేందుకు మంగళవారం పార్లమెంటు సన్నాహక సమావేశంలో రాష్ట్ర మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆదేశాల మేరకు భూపాలపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ గా గణపురం మండల పరిషత్ వైస్ ఎంపీపీ విడిదినేని అశోక్ ను నియమిస్తూ ఏఐసీసీ అధికార ప్రతినిధి వరంగల్ పార్లమెంటు నియోజకవర్గం ఇన్చార్జిగా సుజాత పాల్ నియామక పత్రం అందజేశారు ఈ సందర్భంగా అశోకు మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన రాష్ట్ర మంత్రివర్యులు శ్రీధర్ బాబు భూపాలపల్లి ఎమ్మెల్యే గంధ సత్యనారాయణ రావు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఐత ప్రకాశ్ రెడ్డి పార్టీ నాయకులు పేరుపేరునా నా కృతజ్ఞతలు తెలిపారు



# ముదిగుంట గ్రామంలో ముగిసిన ఎల్లమ్మ తల్లి బోనాల పండుగ

**జైపూర్, నేటి ధాత్రి:**
మంచిర్యాల జిల్లా జైపూర్ మండలం ముదిగుంట గ్రామంలో ఆదివారం రోజు ప్రారంభమైన శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి బోనాల పండుగ బుధవారం రోజు ముగింపు దశకు చేరుకుంది. 5 సంవత్సరాలకు ఒకసారి గౌడ కులస్తులందరూ కలిసి గొప్పగా జరుపుకునే ఈ వేడుకకి నెలరోజుల ముందునుండే అందరూ కలిసి ప్రణాళికని రూపొందించుకొని కార్యక్రమాన్ని మొదలు పెట్టారు. ఆలయ ప్రాంతాన్ని శుద్ధి చేసి రంగులతో, విద్యుత్ దీపాలతో, పచ్చని పందిళ్లతో అమ్మవారి ఆలయాన్ని నూతనంగా ముస్తాబుచేసి అమ్మవారి కళ్యాణ మహోత్సవానికి సిద్ధం చేశారు. ఎల్లమ్మ తల్లి కళ్యాణ మహోత్సవాన్ని వీక్షించడానికి అమ్మవారి కృపకు పాత్రులు కావడానికి ఎక్కడెక్కడో దూర ప్రాంతాల్లో నివసించే గౌడ కులస్తులంతా సొంతగూటికి చేరుకుని బంధుమిత్రులను పిలుచుకొని వేడుకను జరుపుకుంటున్నారు. కార్యక్రమం మొదటి నుండి అమ్మవారి మహత్యాన్ని చరిత్రను ఒగ్గుకథ రూపంలో అందరికీ తెలియజేస్తూ వచ్చారు. ఆదివారం రోజున పోచమ్మ తల్లి బోనాలతో మొదలైన కార్యక్రమం నిర్విరామంగా కొనసాగుతూ కళ్యాణం, నాగవెల్లి పట్నం కార్యక్రమాలు పూర్తి చేసుకొని ముగింపు దశకు చేరుకుంది. ప్రతి గౌడ కుటుంబంలోని ఆడపడుచులు ఎల్లమ్మ తల్లి బోనాలు ఎత్తుకొని మంగళవారం రోజున మాదిగ లంద నుండి ఎల్లమ్మ తల్లిని మేళ తాళాలతో, డప్పు చప్పులతో, ఉగ్రూతలూగించే ఒగ్గు కళాకారుల కీర్తనలతో నృత్యాలతో, గ్రామస్తుల కోలహలాల మధ్య ఆలయానికి తీసుకువచ్చారు. బుధవారం ఉదయాన పోతురాజు చేసే బలి కార్యక్రమంతో ఈ వేడుక ముగుస్తుంది. ఈ సందర్భంగా గౌడ కుల పెద్దలు మాట్లాడుతూ గ్రామమంత సస్యశ్యామలంగా ఉండాలని, అమ్మవారి కృప కరుణ ప్రజలందరిపై ఉండాలని జరుపుకునే ఈ వేడుకలో గ్రామస్తులతో పాటు, చుట్టుపక్క గ్రామాల ప్రజలు కూడా అధిక సంఖ్యలో పాల్గొనడంతో గ్రామం అంతా పండుగ వాతావరణం తలపించిందని, అంగరంగ వైభవంగా ఎల్లమ్మ తల్లి కళ్యాణ మహోత్సవం జరిగిందని, అమ్మవారి కృపతో అందరి సహాయ సహకారాలతో ఈ బోనాల పండుగ కార్యక్రమం విజయవంతంగా పూర్తయిందని, అందరికీ ధన్యవాదాలు తెలిపారు.

**గుండా సురేష్ గౌడ్ ఆధ్వర్యంలో బుధవారం రోజున**



**అన్నదాన కార్యక్రమం**

ముదిగుంట గ్రామ ఎల్లమ్మ తల్లి బోనాల పండుగ ముగింపు సందర్భంగా ముదిగుంటవాసి మరియు మందమర్రి కోల్ బెల్ట్ లారీ అసోసియేషన్ ఉపాధ్యక్షులు అయినటువంటి గుండా సురేష్ గౌడ్ ఆధ్వర్యంలో అరికొల్ల రమేష్, బత్తుల శ్రీనివాస్ యాదవ్, జిల్లాల శ్రీకాంత్ గౌడ్, నేరెళ్ల నరేష్ గౌడ్, జిల్లాల శ్రీనివాస్ గౌడ్, మొగిలిపాక ప్రసూన్ గౌడ్, జక్కుల మహేష్ గౌడ్, సంకటి హరీష్, కొరివి హరిప్రసాద్, జోగుల సదానందం, అగ్గు శ్రీధర్, ఎం.శ్రీనివాస్ రెడ్డి, ఏ.సారంగపాణి, పాగాల సమ్మయ్య, పుప్పాల సత్తయ్య, కటకం ప్రశాంత్, వరికోల రాజు, దాతల సహాయంతో బుధవారం రోజున భక్తులందరికీ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. కావున భక్తులందరూ పెద్ద సంఖ్యలో పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని గుండా సురేష్ గౌడ్ కోరారు.

# రైతుబంధు మాజీ కోఆర్డినేటర్ ను పరామర్శించిన చల్లా

**పరకాల, నేటిధాత్రి:**
కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ హన్మకొండ లోని ఓ ప్రైవేట్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న వరంగల్ జిల్లా రైతుబందు మాజీ కో ఆర్డినేటర్ బొల్లే బిక్షపతిని బుధవారం పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పరామర్శించారు. బిక్షపతి ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లకు సూచించారు. ఈ సందర్భంలో నడికుడ మండల దురిషెట్టి చంద్రమౌళి బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# పెంచిన టెట్ పరీక్ష ఫీజును తగ్గిస్తూ ప్రభుత్వం నిరుద్యోగుల పై మోపిన ఆర్థిక భారం తగ్గించాలి

- ఏ.ఐ.ఎస్.బి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హకీమ్ నవీద్ డిమాండ్

**డేస్క్, నేటిధాత్రి:**
టెట్ పరీక్ష ఫీజును అధికంగా పెంచడం వల్ల నిరుద్యోగుల పై పెనుబారం పడుతుందని ఏ. ఐ.ఎస్.బి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హకీమ్ నవీద్ అన్నారు, గతంలో ఒక్క పేపర్ రాస్తే 200, రెండు పేపర్లకు 300 ఫీజు చొప్పున ఉండేది కానీ ఇప్పుడు అధికారంలో ఉన్నటువంటి ప్రభుత్వం ఒక పేపర్ కి 1000 రూపాయలు రెండు పేపర్లకి రెండు వేల రూపాయల ఫీజు పెంచడం వలన నిరుద్యోగుల పై అధిక ఆర్థిక భారం పడుతుంది అని అయినా ఆవేదన వ్యక్తం చేశారు , గత ప్రభుత్వం హయాంలో నిరుద్యోగులు కోచింగ్ సెంటర్లలో వేల రూపాయల ఫీజులు కట్టి కోచింగ్ లు తీసుకొని ప్రభుత్వ అసమర్థత వల్ల పరీక్షలలో అవకతవకలు జరిగి , నిరుద్యోగులు ఆర్థికంగా మానసికంగా నష్టపోయి ఉన్నారని ఆయన అన్నారు కావున పాత ఫీజు విధానాన్ని కొనసాగించాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వానికి ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు



# గ్రామానికి అండగా విగ్రహ ప్రతిష్టాపనలు

- పోచమ్మ తల్లి బోనాలతో సుభిక్షంగా పాడిపంటలు
- గ్రామ దేవతలకు నిలయాలు పల్లెలు
- సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతిబింబాలు గ్రామాలు
- పలు దేవాలయాల ఉత్సవాల్లో పాల్గొన్న
- హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వోడితల ప్రణవ్


**వీణవంక, (కరీంనగర్ జిల్లా), నేటిధాత్రి:**
వీణవంక మండల పరిధిలోని చల్లూరు, మామిడాలపల్లి పలు దేవాలయాల్లో, దేవాలయ ఉత్సవాల్లో హుజురాబాద్ కాంగ్రెస్ ఇంచార్జ్ వోడితల ప్రణవ్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. చల్లూరు గ్రామంలోని శ్రీ వేణుగోపాలస్వామి ఆలయంలో వార్షిక, బ్రహ్మోత్సవాలలో చివరి రోజు భాగంగా పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అర్చకులు వేదమంత్రాలతో హారతి సమర్పిస్తూ బ్రాహ్మణ ఆశీర్వచనాలు అందజేశారు. రథోత్సవం సందర్భంగా రథంపై టెంకాయ కొట్టి పూజలు జరిపారు. అనంతరం అదే గ్రామంలో రజక సంఘం ఆధ్వర్యంలో జరుగుతున్న పోచమ్మ తల్లి బోనాల ఉత్సవాలు పాల్గొని, మహిళలతో కాసేపు ముచ్చటించారు. మాదెలయ్య దేవాలయంలో టెంకాయ కొట్టి ప్రత్యేక పూజలు జరిపారు. అనంతరం మామిడాలపల్లి గ్రామంలో నూతనంగా ప్రతిక్షేపించనున్న శ్రీ రాజా రాజేశ్వర దేవాలయంలో ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. వేద బ్రాహ్మణులు మంత్రోత్సవ నడుమ, దేవత ఆశీర్వాదములు అందజేస్తూ, అక్షింతలు వేస్తూ, దేవతామూర్తులకు ప్రత్యేక పూజలు జరిపిస్తూ, ప్రణవ్ కు



శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. టెంకాయ కొట్టి స్వామివారి తీర్థ ప్రసాదాల స్వీకరించారు. వోడితల ప్రణవ్ వెంట కాంగ్రెస్ నాయకులు తిప్పారపు సంపత్, కిరణ్, తోపాటు మామిడాల పల్లి గ్రామానికి చెందిన ఎడ్ల లావణ్య – రవీందర్ రెడ్డిల ఆధ్వర్యంలో మహా అన్నదాన తీర్థ ప్రసాదాలను ఏర్పాటు చేయడంతో గ్రామ ప్రజలు ఆనందంగా స్వీకరించారు. ,కాంగ్రెస్ నాయకులు శ్యాంసుందర్ రెడ్డి,సాహెబ్ హుస్సేన్, రెడ్డి సంఘం సీనియర్ నాయకులు నల్ల కొండల్ రెడ్డి, ,జైపాల్ రెడ్డి, ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి మూల రజిత– పుల్లారెడ్డి,శ్రీరామోజు చంద్రమౌళి, మాజీ సర్పంచ్ బండ సుజాత– కిషన్ రెడ్డి,జెడ్పిటిసి మాదాడి శ్రీదేవి తాళ్ల పెల్లి తిరుమలేష్, కనకం వెంకట స్వామి, నరసింహారెడ్డి, నల్ల కొండల్ రెడ్డి,సత్యనారాయణ,రాంగోపాల్ రెడ్డి,గురు, విశ్వకర్మ స్టేట్ యూత్ ప్రెసిడెంట్ ఉదారపు నరసింహ చారి, యూత్ నాయకులు సజ్జాద్, ఆయా గ్రామాల కాంగ్రెస్ కార్యకర్తలు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రాకమకొండ తిరుమల నాథ స్వామి బ్రహ్మోత్సవ పల్లకి సేవలో వంశన్న

**మహబూబ్ నగర్ జిల్లా, నేటిధాత్రి:**
మహబూబ్ నగర్ జిల్లా హన్వాడ మండలం మాదారం గ్రామంలోని స్వయంభు శ్రీ రాకమకొండ తిరుమల నాద స్వామి బ్రహ్మోత్సవాల పల్లకి సేవలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన సిడబ్ల్యుసి ప్రత్యేక ఆహ్వానితులు మహబూబ్ నగర్ పార్లమెంట్ అభ్యర్థి చల్లా వంశీచంద్ రెడ్డి, వంశన్నకు ఘనస్వాగతం పలికిన స్థానిక ప్రజలు, ఆలయాన్ని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారిని దర్శించుకోవడం సంతోషంగా ఉందన్నారు. స్థానిక గ్రామస్తుల వినతి మేరకు ఆలయ అభివృద్ధికి సహకరిస్తానని వంశన్న హామీ ఇచ్చారు. పలు స్థానిక సమస్యలపై త్వరలో



పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అర్హులైన ప్రతి ఒక్కరికి కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన సంక్షేమ పథకాలన్నీ తప్పకుండా అమలుపరుస్తామన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలిపించి ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో సురేందర్ రెడ్డి, పీసీసీ కార్యదర్శి ఎన్ వెంకటేష్ , స్థానిక నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# యాసంగి ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించాలి

➤ఏప్రిల్ 1వ తేదీలోగా ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు

➤ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘన జరుగకుండా కొనుగోళ్ళు జరపాలి



**భూపాలపల్లి, నేటిధాత్రి:**
యాసంగి ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అన్నారు. బుధవారం కలెక్టరు కార్యాలయంలోని సమావేశ మందిరంలో జిల్లా పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియపై కొనుగోలు కేంద్రాల ఇంచార్జ్ లు, వ్యవసాయ, సహకార, డిఆర్డీఏ, తూనికలు కొలతలు, రవాణా, మార్కెటింగ్ శాఖ అధికారులు, రైస్ మిల్లర్ల తో 2023-24 యాసంగి ధాన్యం కొనుగోలపై సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ యాసంగి ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలన్నారు. జిల్లావ్యాప్తంగా 189 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని, సుమారు లక్ష 20 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యంగా నిర్ణయించామన్నారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఎప్పటికపుడు కేంద్రాల నుండి మిల్లులకు తరలించాలని తెలిపారు. నిబంధనల ప్రకారంగా ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతులకు ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. ఏప్రిల్ 1వ తేదీ వరకు ప్రతి మండల కేంద్రంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలన్నారు. ఏప్రిల్ ఒకటో తేదీ నుండి జూన్ 30వ తేదీ వరకు దాన్యం కొనుగోలు ప్రక్రియ నడుస్తుందని తెలిపారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పాటించాలని, ఉల్లంగన జరిగితే ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. దాన్యం కొనుగోలు కేంద్రాలలో ప్రజా ప్రతినిధులకు చెందిన ఫ్లెక్సీలు, ఫోటోలు లాంటివి లేకుండా చూసుకోవాలని అన్నారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తే కొనుగోలు కేంద్రాల ఇన్చార్జిలపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సంవత్సరం ఉష్ణోగ్రతలు ఎక్కువగా ఉన్నందున ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు ,హమాలీలు వడ దెబ్బకు గురి కాకుండా టెంట్లు, షేడ్ నెట్ లు, చలువ పందిళ్ళు ఏర్పాటు చేసి నీడ ఉండేవిధంగా చూసుకోవాలని త్రాగునీరు, ఓ.ఆర్.ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ప్యాడి క్లీనింగ్ మిషన్లను, తేమా శాతాన్ని కొలిచే మాయిచ్చర్ మిషన్లను, టార్పాలిన్లు అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. లీగల్ మెట్రాలజీ అధికారుల ద్వారా ధ్రువీకరణ పొందిన కాంటాలు, ఎలక్ట్రానిక్ వేయింగ్ మిషన్ లను ఉపయోగించాలన్నారు. ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రెండు ఫ్లెక్సీలను ఏర్పాటు చేసి ఒక దానిలో నాణ్యత ప్రమాణాల గురించి , మరొక ఫ్లెక్సీలో అధికారుల ఫోన్ నెంబర్లు, అలాగే రైతులు పాటించవలసిన నిబంధనలు, పాటించకూడని నిబంధనలను సంబంధిత ట్రాన్స్పోర్ట్ నంబర్ ను తెలిపే విధంగా ఏర్పాటు చేయాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, డిఆర్డీఓ నరేష్, పౌర సరఫరాల సంస్థ మేనేజర్ రాఘవేందర్, పౌర సరఫరాల అధికారి నర్సింగ్ రావు, డిసిఓ శైలజ, వ్యవసాయ అధికారి విజయ్ కుమార్, తూనికలు కొలతల అధికారి శ్రీలత, మార్కెటింగ్ అధికారి కనక శేఖర్, రవాణా అధికారి సంధాని, కొనుగోలు కేంద్రాల ఇన్ ఇన్చార్జ్ లు, ఐకెపి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



# కన్నుల పండువగా శ్రీవెంకటేశ్వరుని కళ్యాణోత్సవం

▶▶ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే సత్యం

**రామడుగు, నేటిధాత్రి:**
కరీంనగర్ జిల్లా రామడుగు మండలం గోపాలరావుపేట గ్రామంలోని శ్రీవెంకటేశ్వరస్వామి పద్మావతి అలివేలుమంగల కళ్యాణోత్సవం వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య అంగరంగ వైభవంగా వైభవోపేతంగా కొనసాగింది. ఈకళ్యాణ మహోత్సవానికి ముఖ్య అతిథిగా చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం హాజరై మొక్కులు చెల్లించుకున్నారు. ఈసందర్భంగా కళ్యాణ ఉత్సవానికి హాజరైన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంను ఆలయ కమిటీ నిర్వాహకులు శాలువాతో ఘనంగా సన్మానించి, స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ నార్ల



రమేష్, ఆలయ ప్రధాన అర్చకులు డింగిరి సత్యనారాయణ చార్యులు, కిరణాచార్యులు, రమణాచార్యులు, సభ్యులు దొనపాటి సీతారాంరెడ్డి, ముదిగంటి సత్యనారాయణరెడ్డి, రాజిరెడ్డి, కమిటీ సభ్యులు, గ్రామస్తులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా సహకరించండి

**మొగుళ్ళపల్లి, నేటిధాత్రి:**
రానున్న పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా సహకరించాలని భూపాలపల్లి డిఎస్పి సంపత్ రావు ప్రజలు, రాజకీయ నాయకులను కోరారు. రాబోయే ఎన్నికల దృష్ట్యా మొగుళ్ళపల్లి మండల కేంద్రంలోని పెద్ద వాగు బ్రిడ్జి వద్ద ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ ను అయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. వాహనాల తనిఖీలు నిర్వహించి సిబ్బందికి తగు సూచనలు చేశారు. ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన, ఒక వర్గాన్ని, వ్యక్తులను లేదా పార్టీలను రెచ్చగొట్టే విధంగా వ్యవహరించిన తగిన చర్యలు తీసుకుంటామని



హెచ్చరించారు. ఎన్నికలు సజావుగా జరిగేలా వివిధ రాజకీయ పార్టీలు, ప్రజలు పోలీసులకు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో చిట్యాల సీఐ మల్లేష్ యాదవ్, ఎస్ఐ అశోక్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పోచమ్మ బోనాల పండుగ లో పాల్గొన్న ప్రభుత్వ విప్

**చందుర్తి, నేటిధాత్రి:**
చందుర్తి మండలం మర్రిగడ్డ, కట్ట లింగంపెట్ గ్రామంలో పోచమ్మ బోనాల పండుగలో ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు శ్రీనివాస్ పాల్గొన్నారు ..ప్రభుత్వ విప్ అమ్మవారిని దర్శించి ప్రత్యేక పూజ నిర్వహించారు.. ఈ సందర్భంగా మాట్లాడుతూ అమ్మవారి దీవెనలు ప్రజలందరిపై ఉండాలని పాడిపంటలు చల్లగా ఉండాలని వేడుకున్నారు అనంతరం గ్రామస్తులు ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ



నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# కేటీఆర్ ఖాబర్ధార్ నోరు అదుపులో పెట్టుకో

## మెదక్ జిల్లా కాంగ్రెస్ నాయకులు బుడ్డ భాగ్యరాజ్

**కొల్చారం( మెదక్ ), నేటిధాత్రి:**
ఫోన్ టాపింగ్ కేసు విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నా వెంట్రుక కూడా పీకలేడని దొర అహంకారంతో కేటీఆర్ చేసిన వ్యాఖ్యలకు బుడ్డ భాగ్యరాజ్ కేటీఆర్ పై ఘాటైన విమర్శలు చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలు-కర్రు కాల్చి వాత పెట్టినా ఇంకా బుద్ధి రాలేదని, కేటీఆర్ మతి భ్రమించి మితిమీరి మాట్లాడుతున్నాడని. కేటీఆర్ వెంట్రుకలు నమూనాలను ఫోరెన్సికి టెస్టులకు పంపాలని బుధవారం మీడియాతో అన్నారు. గతంలో రేవంత్ రెడ్డి,కేటీఆర్ పై సవాలు విసిరితే నిజాలు బహిర్గతమైతావని భయపడి టెస్టులకు రాలేదని ఆయన గుర్తు చేశారు. కేటీఆర్ ఎంత మొరిగినా చట్టం తన పని తాను చేసుకొని పోతుందని రాబోయే రోజుల్లో



ఇంకా చాలా విషయాలు బయటకి వస్తాయని, అప్పుడు ఉంటది సూడూ ఈనా బి అర్ఎస్ పార్టీ పని పడతాం అని కాంగ్రెస్ జిల్లా నాయకులు బుడ్డభాగ్యరాజ్ అన్నారు.

# నీళ్లు లేక ఎండిన పొలాలను పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే గండ్ర

**భూపాలపల్లి, నేటిధాత్రి:**
రేగొండ మండలం రంగయ్యపల్లి గ్రామంలో చేతికొచ్చిన వరి పంట నీరులేక ఎండిపోయిన వరి పొలాలను పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి స్థానిక రైతు కాంతాల నారాయణరెడ్డి పొలాన్ని పరిశీలించారు. గత ఏడాది ఇదే మాసంలో సమృద్ధిగా నీరు ఉన్న పరిస్థితి నేడు రైతులకు ధీన స్థితిని కల్పించిన కాంగ్రెస్ ప్రభుత్వం. ఎస్ ఆర్ ఎస్ పీ డిబిఎం 38 కాలువ ద్వారా నేరుగా 24చెరువులు నిండాలి. అవి నిండాక మత్తడి పోస్తే 34చెరువులు నిండుతాయి. ఎస్ ఆర్ ఎస్ పి కెనాల్ కాల్వ ద్వారా నీళ్ల ఉమ్మడి రేగొండ మండలంలో 19300ఎకరాలు సాగు ఆధారపడి వుంది. ఇప్పుడు 19300 ఎకరాలు సాగు నీళ్లు లేక ప్రశ్నార్థకంగా మారింది. పంటపొలాలు బీటలు వారి



వుంది. కాళేశ్వరం రిపేర్ చెసి రైతులకు నిరందించ కుండా రాజకీయం చెసి లబ్ధి పొందడానికి ముఖ్యమంత్రి ప్రయత్నం చేస్తున్నాడు. ఎమ్మెల్యే రైతుల బాధ మీద కంటే పార్లమెంట్ ఎన్నికల్లో లబ్ధి కోసం చేరికల పైన దృష్టి పెట్టి రైతులను మోసం చేస్తున్నాడు. 100రోజుల్లో అన్ని చేస్తాం అని చెప్పి గద్దనెక్కిన సర్కారు నేడు కాళేశ్వరం గేట్లు తెరవడం చేతకాక, పార్టీ ఫిరాయింపుల గేట్లు తెరిచింది. రైతులకు ఇస్తామన్న రైతు బంధు రాలేదు, బి ఆర్ ఎస్ ప్రభుత్వ హయాంలో కొనసాగుతున్న రైతు బంధు సహాయం ఇంకా కొనసాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక రైతులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# కొత్తగూడెం మున్సిపల్ కమీషనర్ కి ఘన సన్మానం



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, నేటిధాత్రి:**
శేషాంజన్ స్వామి ని మాల మహానాడు నాయకులు మర్యాదపూర్వకంగా కలుసుకుని.మాల మహానాడు రాష్ట్ర జనరల్ సెక్రటరీ మధుసూదన్ రావు (చిన్ని )ఆధ్వర్యంలో మునిసిపల్. కమీషనర్ కి వివిధ సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. పోస్ట్ ఆఫీస్ సెంటర్ లోని డాక్టర్. బాబాసాహెబ్ అంబేద్కర్.కాంస్య విగ్రహం దుమ్ముపట్టి కళావిహీనంగా తయారైందని, ఏప్రిల్ 14 న ఆయన పుట్టినరోజు సమీపిస్తుండడంతో విగ్రహాన్ని నీటితో కడిగి శుభ్రం చేయించాలని, అంబేద్కర్ ప్రాంగనానికి ఇతరుల సొంత బ్యానర్లు కట్టకుండా చూడాలని,పోస్ట్ ఆఫీస్ సెంటర్ ని అంబేద్కర్ సెంటర్ గా వ్యవహరించడానికి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. వేసవిలో పట్టణ ప్రజలకు ఇబ్బందులు లేకుండా కిన్నెరసాని నీటి సరఫరా జరిగేటట్లు చూడాలని, వేసవిలో నీటి సరఫరా పైప్ లైన్లు లేకేజి బారిన పడకుండా ముందుజాగ్రత చర్యలు గైకొనాలని కోరినారు. అనంతరం కమీషనర్ కి.బొకే అందించి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమం లో . మధుసూదన్ రావు(చిన్ని) తోపాటు పాటు రాష్ట్ర మాల మహానాడు సెక్రెటరీ కూరపాటి రవీందర్, మాల మహానాడు రాష్ట్ర మహిళ అధికార ప్రతినిధి మేదిని లక్ష్మి, మాల మహానాడు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి జల్లా రాజేష్,సహాయ కార్యదర్శి సబ్బారపు నాగేందర్ (బుషి ),నాయకులు నేటిదాత్రి జిల్లా స్టాఫ్ రిపోర్టర్. వెలగపల్లి నాగయ్య, కార్మిక నాయకులు . శ్రీనివాస్, . వెంకట్, నరేష్, .నాగేందర్, ఈశ్వర్, రాము తదితరులు పాల్గొన్నారు.

# రేణుక ఎల్లమ్మ పట్నాలకు హాజరైన పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్



**ఎండపల్లి, నేటిధాత్రి:**
ఎండపల్లి మండలం కొత్తపేట గ్రామంలో గౌడకులస్తులు ఇలవెల్పు శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి కళ్యాణం మరియు పట్నాల బుధవారం పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ హాజరై ,అమ్మ వారి దీవెనలు తీసుకొని,నియోజక వర్గం లోని ప్రజలందరూ హాయిగా వర్ధిల్లాలని ,అమ్మ వారి దీవెనలు అందరికీ ఉండాలని వేడుకున్నారు,ఈ సందర్భగా ఆలయ కమిటీ సభ్యులు కొప్పుల ఈశ్వర్ ను శాలువాతో సన్మానించారు, ఈ కార్యక్రమంలో మండల బిఆర్ ఎస్ అధ్యక్షులు సింహాచలం జగన్, పడిదెం వెంకటేష్, రియాజ్, మాజీ ఎంపిటిసి కోడి గంగయ్య, సీనియర్ నాయకులు రామడుగు రాజేష్,నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# టెట్ అర్హత పరీక్ష ఫీజు తగ్గించాలి

**నేటిధాత్రి: నేటిధాత్రి:**
టెట్ అర్హత ఫీజు తగ్గించాలని కోరుతూ టెట్ సూపరింటెండెంట్ నాగరాజు గారికి వినతి పత్రం సమర్పించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గతంలో టెట్ ఒక పేపర్కు రూ.200 ఫీజు ఉండగా దాన్ని రూ.1000కి పెంచారని,రెండు పేపర్లు రాసే అభ్యర్థులకు గతంలో రూ.300గా ఉన్న ఫీజును ఏకంగా రూ.2,000కు వరకు పెంచారని ఫీజులను ఈ స్థాయిలో పెంచడం నిరుద్యోగులకు అన్యాయం చేసినట్టేనని అన్నారు. ఇప్పటికే కోచింగ్, శిక్షణ,హాస్టల్ ఫీజులకే వేలకు వేల రూపాయలు ఖర్చుపెడుతున్న అభ్యర్థులకు ఇది భారం కానుందని అన్నారు.దేశంలో ఎక్కడ లేని విధంగా టెట్కి ఒక్కో పేపర్కి వెయ్యి రూపాయల ఫీజు చెల్లించాలి అనడం మూర?త్వమేనని అన్నారు.ఎన్నికలకు



ముందు నిరుద్యోగుల నుంచి ఎలాంటి ఫీజులు వసూలు చేయమని చెప్పి ఇప్పుడు మాట మార్చడం సరికాదన్నారు.ఆన్ లైన్ పరీక్ష పేరిట వేలకు వేల రూపాయలు వసూలు చేయటం సరికాదు. వెంటనే టెట్ ఫీజు తగ్గించాలి. లేదంటే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరిస్తున్నాము.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ విద్యార్థి సంఘం రాష్ట్ర నాయకులు జంగయ్య,నాగేందర్, అవినాష్,శ్రీకాంత్, జాన్,క్రాంతి,తరుణ్,వంశీ,రాహుల్,రాకేష్

# రక్తదానం అన్నదానం జరుపుకున్న మెగా అభిమానులు

**కూకట్పల్లి, నేటిధాత్రి:**
మెగాస్టార్ చిరంజీవి తనయుడు రా మ్ చరణ్ పుట్టినరోజు సందర్భంగా నేడు శ్రీశ్రీశ్రీ పోచమ్మ దేవాలయం ప్రాంగణంలో అఖిల భారత రామ్ చరణ్ యువత అరవింద్ చెర్రీ,సం దీప్ ధనపాల ఆధ్వర్యంలో రక్త దానము,అన్నదానం కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమానికి కూకట్పల్లి నియోజకవర్గ జనసేన పార్టీ కంటె స్టెంట్ ఎమ్మెల్యే అభ్యర్థి ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ ముఖ్య అతిథిగా పా ల్గొని ఈ కార్యక్రమమును మెగా ఫ్యాన్స్ అధ్యక్షుడు రవణంస్వామి నాయుడు తో కలసి ప్రారం భించా రు.ఈ సందర్భంగా ప్రేమ కుమార్ మాట్లాడుతూ...... యువకులు రక్తదానం చేయడం అంటే ప్రాణం దానం చేయడమే అని,నేటి యువ త మానవతా దృక్పధముతో సమా జంలో ఇలాంటి కార్యక్రమంలో



నిర్వ ర్తించడము పాల్గొనడం గర్విం చదగ్గ విషయమని,ప్రజల ప్రాణాలు కాపాడుకోవడం కొరకై రక్త దానము అనే విధానాన్ని ప్రజల్లోకి తీసుకువ చ్చిన మెగాస్టార్ చిరంజీ వికి,చిరంజీవి బ్లడ్ బ్యాంక్ ద్వార దేశంలోని వివిధ రాష్ట్రాల్లో ఉన్న మెగా అభిమాను లను ప్రోత్సహిస్తున్న మెగా ఫ్యాన్స్ అధ్యక్షుడు రవణం స్వామి నాయుడుకి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ రాం బాబు,భుట్టో రాంబాబు కొల్లా శంక ర్,పి.సుభాష్,షణ్ముఖ,నూతి రాంబా బు,పులగం సుబ్బు,మధుసూధన్ రెడ్డి,సుధాక ర్,నవీన్,అంజి,మెగా అభిమానులు పాల్గొన్నారు.

# మండల యూత్ అధ్యక్షుడి కుటుంబాన్ని పరామర్శించిన బహుజన నాయకులు




**చిట్యాల, నేటిదాత్రి:**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అల్లకొండ కుమార్ తండ్రి ఇటీవలే అనారోగ్యం తో మరణించడగా విషయం తెలుసుకున్న విముక్త చిరుతల పార్టీ హన్మకొండ జిల్లా అధ్యక్షులు అంబాలా అనిల్ కుమార్, మండల అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు సరిగోమ్ముల రాజేందర్ బుధవారం రోజున అల్లకొండ కొండ కుమార్ కుటుంబాన్ని పరామర్శించి ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు, వారి వెంట బహుజన నాయకులు తదితరులు ఉన్నారు.

# నిరు పేద వదువు వివాహానికి పుస్తె మట్టెలు అందజేత

**రామాయంపేట(మెదక్), నేటిధాత్రి:**
రామాయంపేట మండల పరిధిలోని గొల్లి పర్తి ఎక్స్ రోడ్ వద్ద భవాని శంకర అన్న ప్రసాద వితరణ సేవ క్షేత్రం వ్యవస్థాపకులు, శ్రీ, మంగళ నాగభూషణచారి పుణ్య దంపతుల చేతుల మీదుగా సుతార్ పల్లి, గ్రామం లో,ఒక నిరు పేద కుటుంబానికి చెందిన,రాగి భాగ్యమ్మ స్వామి దంపతు ల, చిన్న కుమార్తె శిరీష అనే నిరుపేద, వధువు వివాహాన్ని,ప్రగతి ధర్మారం లోని కన్వెన్షన్, హాల్లో బుధ వారం, రోజున వివాహం జరిపించగా ఈ,వివాహానికి ముఖ్యఅతిథులుగా,పేరేని గంగమని రాజేష్, సమంత హాజరై నిరుపేద వివాహాని కి,పుస్తె మట్టెలు బహుకరించి, వివాహాన్ని జరిపించారు.



# ఎస్సైని మర్యాదపూర్వకంగా కలిసిన దళిత సంఘాల నాయకులు



**నల్లబెల్లి, నేటిధాత్రి:**
నల్లబెల్లి పోలీస్ స్టేషన్లో నూతన ఎస్సైగా రామారావు బాధ్యతలు చేపట్టగా బుధవారం దళిత సంఘాల నాయకులు ఎస్సైని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాన్ని అందజేసి స్వాగతం పలికారు మండలంలోని ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి శాంతి భద్రతలను పరిరక్షిస్తూ ప్రజల మన్ననలు పొంది మరిన్ని ఉన్నత స్థాయి శిఖరాలను అధిరోహించాలని వారు కోరారు కార్యక్రమంలో అణగారిన వర్గాల ఐక్యవేదిక వ్యవస్థాపక అధ్యక్షుడు పరికి కోర్నెల్, ఏ బి ఎస్ ఎఫ్ జిల్లా కార్యదర్శి బొట్ల నరేష్, నాయకులు బొట్ల మొగిలి, ఇంద్రసేన, ఎల్ల స్వామి, బొమ్మ కంటి అనిల్ తదితరులు ఉన్నారు.

# అన్ని స్థానాలకు అభ్యర్థులను ప్రకటించిన అధినేత కేసీఆర్

- సందడిగా సన్నాహక సమావేశాలు
- దూకుడు పెంచిన అభ్యర్థులు
- బీఆర్ఎస్ శ్రేణుల్లో సార్వత్రిక జోష్
- కాంగ్రెస్, బీజేపీల వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లేలా కార్యాచరణ




**దేస్క్, నేటిధాత్రి:**
బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అన్ని పార్లమెంటు స్థానాలకు అభ్యర్థులను ప్రకటించారు. గ్రేటర్‌కు నాలుగు పార్లమెంటు స్థానాలతో అనుబంధం ఉండగా.. సార్వత్రిక ఎన్నికల్లో బీఆర్ఎస్ శ్రేణులు దూకుడు పెంచారు. పలు నియోజకవర్గాల్లో సన్నాహక సమావేశాలు ఇప్పటికే మొదలవ్వగా.. ఎన్నికల నోటిఫికేషన్ నాటికి అన్ని నియోజకవర్గాల్లో సమావేశాలు పూర్తయ్యేలా కార్యాచరణను రూపొందించి అమలు చేస్తున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ప్రత్యర్థి పార్టీకి, బీఆర్ఎస్ మధ్య ఓట్ల శాతం స్వల్పంగానే తేడా ఉండటం.. కాంగ్రెస్, బీజేపీపై ప్రజల్లో వ్యతిరేకత పెరగడం బీఆర్ఎస్‌కు అనుకూలిస్తాయని పార్టీ శ్రేణులు భావిస్తున్నాయి.

సిటీబ్యూరో,
తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అధ్యక్షతన సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని నేతలతో మంగళవారం సన్నాహక సమావేశం నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి ఎంపీ అభ్యర్థి తీగుళ్ల పద్మారావుగౌడ్‌తో పాటు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరుకున్నారు. ఈ సందర్భంగా పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో అనుసరించాల్సిన వ్యూహాలపై కేటీఆర్ దిశానిర్దేశం చేయనున్నారు.

## రంగంలోకి బలమైన అభ్యర్థులు..

బీఆర్ఎస్ అధినేత వ్యూహాత్మకంగా ఎంపీ స్థానాలకు బలమైన అభ్యర్థులను రంగంలోకి దించారు. చేవెళ్ల స్థానం నుంచి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజు, సికింద్రాబాద్ నుంచి పద్మారావు గౌడ్, మల్కాజిగిరి నుంచి రాగిడి లక్ష్మారెడ్డి, హైదరాబాద్ నుంచి గడ్డం శ్రీనివాస్ యాదవ్‌లను అభ్యర్థులుగా ప్రకటించారు. గట్టి పోటీనిచ్చే అభ్యర్థులను ప్రకటించడంతో పార్టీ శ్రేణుల్లో హర్షం వ్యక్తమవుతున్నది. వ్యూహాత్మకంగా చేవెళ్ల, హైదరాబాద్, సికింద్రాబాద్ స్థానాలకు బీసీ సామాజిక వర్గానికి చెందిన అభ్యర్థులను ప్రకటించి ప్రత్యర్థులకు సవాల్ విసిరారు. అసెంబ్లీ ఎన్నికల్లో గ్రేటర్‌లోని అన్ని స్థానాలను గెలుచుకుని బీఆర్ఎస్ సత్తా చాటింది. అదే ఉత్సాహంతో పార్లమెంటు ఎన్నికల్లోనూ మెజార్టీ ఎంపీ స్థానాలను గెలుచుకునేలా గులాబీ శ్రేణులు ముందుకు సాగుతున్నాయి. కాంగ్రెస్, బీజేపీలపై ప్రజల్లో ఉన్న వ్యతిరేకతను ప్రస్తుత ఎన్నికల్లో అనుకూలంగా మలుచుకోవాలని బీఆర్ఎస్ శ్రేణులు భావిస్తున్నాయి. ముఖ్యంగా కాంగ్రెస్ అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చకపోవడం.. అన్ని వర్గాల సంక్షేమాన్ని సైతం విస్మరించడం వంటి అంశాలను ప్రజల్లోకి తీసుకెళ్లి బీఆర్ఎస్ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పార్టీ శ్రేణులు కృషి చేస్తున్నాయి.

## సమావేశాలతో క్యాడర్‌ను సన్నద్ధం చేస్తూ..

పార్లమెంటు ఎన్నికల్లో అన్ని పార్టీల కంటే ముందుగానే బీఆర్ఎస్ పార్టీ దూకుడుగా వ్యవహరిస్తున్నది. పార్టీ అధినేత కేసీఆర్‌తోపాటు వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావు నేతృత్వంలో ఒక విడుత అన్ని నియోజకవర్గాల నేతలతో సమీక్షా సమావేశాలు నిర్వహించారు. ఆయా సమావేశాల్లో చేసిన దిశానిర్దేశం మేరకు గ్రేటర్‌కు చెందిన నేతలు బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మాజీ ఎమ్మెల్యేలు, పార్టీ ముఖ్య నేతలతో సమావేశాలు నిర్వహించి పార్టీ అభ్యర్థుల గెలుపునకు పక్కా ప్రణాళికను సిద్ధం చేశారు. ఇందులో భాగంగా ప్రతి నియోజకవర్గంలో సమావేశాలను నిర్వహిస్తున్నారు. చేవెళ్ల పార్లమెంటు ఎన్నికలకు సంబంధించి పార్టీ క్యాడర్‌ను సన్నద్ధం చేసేందుకు ఇప్పటికే మహేశ్వరం, పరిగి నియోజకవర్గాల్లో సమావేశాలను నిర్వహించారు. ఈ నెల 26న తాండూరులో, 27న రాజేంద్రనగర్‌లో, 30న శేరిలింగంపల్లిలో, ఏప్రిల్ 1న చేవెళ్లలో, 3న వికారాబాద్‌లో సమావేశాలను నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రస్తుతం జరుగుతున్న సమావేశాలు పార్టీ క్యాడర్‌లో ఉత్సాహాన్ని నింపుతున్నాయి. ఎన్నికల నోటిఫికేషన్ తర్వాత మరోసారి సమావేశాలు నిర్వహించేలా వ్యూహ రచన చేస్తున్నారు. అభ్యర్థులు సైతం ముఖ్య నేతలు, పార్టీ కార్యకర్తలను కలిసి గెలుపునకు కృషి చేయాలని కోరుతున్నారు. కేసీఆర్‌తో భారీ బహిరంగ సభల నిర్వహణకు సంబంధించి రూట్ మ్యాప్‌ను సిద్ధం చేస్తుండటంతోపాటు రోడ్ షోలను నిర్వహించేందుకు ప్లాన్ చేస్తున్నారు. అదేవిధంగా మంగళవారం సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం సమావేశం తెలంగాణ భవన్‌లో వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అధ్యక్షతన నిర్వహించి నాయకులు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేయనున్నారు.

# నేడు ఉప్పల్‌లో ఐపీఎల్ మ్యాచ్

# మెట్రో రైళ్ల సమయం పొడిగింపు

**హైదరాబాద్, నేటిధాత్రి:**
ఉప్పల్ స్టేడియం వేదికగా నేడు ముంబై ఇండియన్స్ సన్ రైజర్స్ హైదరాబాద్ జట్ల మధ్య మ్యాచ్ జరగనుంది. బుధవారం రాత్రి 7:30 గంటలకు మ్యాచ్ ప్రారంభం కానుంది. ఐపీఎల్ మ్యాచ్ సందర్భంగా ఉప్పల్ మార్గంలో మెట్రో రైలు సమయం పొడిగించారు. ఇవాళ మెట్రో రైళ్లు నిర్ణీత సమయానికి మించి నడుస్తాయన్నారు. నాగోల్, ఉప్పల్ స్టేడియం, ఎన్‌జీఆర్ఐ స్టేషన్లలో చివరి రైళ్లు రాత్రి 12:15 గంటలకు బయల్దేరి 1:10 గంటలకు గమ్యస్థానాలకు చేరుకుంటుంది అని మెట్రో అధికారులు వెల్లడించారు.



# రంగారెడ్డి జిల్లాలో ఉరి వేసుకొని వ్యక్తి ఆత్మహత్య

**హైదరాబాద్, నేటిధాత్రి:**
రంగారెడ్డిజిల్లాలో విషాదం చోటు చేసుకుంది. కుటుంబ కలహాలతో ఓ వ్యక్తి ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. వివరాల్లోకి వెళ్తే.. మంచాల మండలం లింగంపల్లి గ్రామానికి చెందిన శ్రీధర్ అనే వ్యక్తి ఇంట్లో గొడవలతో జీవితంపై విరక్తి చెంది బలవన్మరణానికి పాల్పడ్డాడు. సమాచారం అందుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. శ్రీధర్ మృతితో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.




# గొంతు కోసి యువకుడి హత్య

**జీడిమెట్ల, నేటిధాత్రి:**
ద్విచక్ర వాహన విషయంలో ఇద్దరి యువకుల మధ్య జరిగిన గొడవ ఓ యువకుడి హత్యకు దారి తీసింది. ఈ ఘటన జీడిమెట్ల పోలీస్‌స్టేషన్ పరిధిలోని సుభాష్‌నగర్‌లో చోటు చేసుకుంది. జీడిమెట్ల ఎస్ఐ హరీశ్ తెలిపిన వివరాల ప్రకారం%ాా% సుభాష్‌నగర్‌కు చెందిన జైలర్ సింగ్ (20 ) కూలీ. అదే ప్రాంతానికి చెందిన మరో యువకుడు సమీర్, జైలర్ సింగ్ కలిసి మూడు నెలల కిందట తాండూర్‌లో పని చేశారు. అక్కడ పనులు అయిపోవడంతో తిరిగి సుభాష్‌నగర్‌కు వచ్చారు. తాండూర్ నుంచి వచ్చే క్రమంలో జైలర్ సింగ్ తన ద్విచక్ర వాహనాన్ని తాండూర్‌లో వదిలేసి వచ్చాడు. ఆ ద్విచక్ర వాహనాన్ని సమీర్ తాండూర్ నుంచి తీసుకువచ్చే క్రమంలో వాహనాన్ని కింద పడేయడంతో బైక్ కొంత మేరా దెబ్బతిన్నది. తన బైక్‌ను రిపేరు చేయించి ఇవ్వాలని జైలర్ సింగ్ పట్టుబట్టాడు. ఒకవేళ రిపేర్ చేయించకపోతే నీ అంతు చూస్తానని బెదిరించాడు. నా అంతు చూసిన తర్వాతే ఈ బైక్ రిపేర్ చేయిస్తానని సమీర్ సమాధానమిచ్చాడు. సుభాష్‌నగర్ సమీపంలో మంగళవారం ఇరువురు కలుసుకున్నారు. ఇద్దరు మాట్లాడుకునే క్రమంలో మాటా మాట పెరగడంతో కోపోద్రిక్తుడైన సమీర్ తన వెంట తెచ్చుకున్న కత్తితో జైలర్ సింగ్ గొంతు కోశాడు. స్థానికులు గమనించి జైలర్‌సింగ్‌ను ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందాడు. స్థానికుల సమాచారం మేరకు ఘటనా స్థలానికి చేరుకున్న జీడిమెట్ల పోలీసులు కేసు నమోదు చేసి, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు.




# ఆహారం చేజిక్కించుకునేందుకు వెళ్లి 18 మంది మృతి



**దేస్క్, నేటిధాత్రి:**
హమాస్ యుద్ధం తో పాలస్తీనాలోని గాజా స్ట్రిప్ లో విధ్వంసం నెలకొంది. ఓ వైపు పౌరుల మరణాలు, మరోవైపు ఆకలి కేకలతో గాజాలో పరిస్థితి దయనీయంగా మారింది. తినేందుకు తిండి లేక, తాగేందుకు నీళ్లు లేక, తలదాచుకునేందుకు గూడు లేక అక్కడి ప్రజలు అల్లాడిపోతున్నారు. మానవతా సాయం కోసం ఎదురుచూస్తున్నారు. ఇదే సమయంలో ఎటువైపు నుంచి మృత్యువు వెంటాడుతుందోనని ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని బిక్కుబిక్కుమంటూ కాలం వెల్లదీస్తున్నారు. తాజాగా గాజాలో మరో దయనీయ ఘటన చోటు చేసుకుంది. ఎయిర్‌డ్రాప్ ద్వారా జారవిడిచిని ఆహారాన్ని చేజిక్కించుకునేందుకు ప్రయత్నించి 18 మంది ప్రాణాలు కోల్పోయారు. యుద్ధంతో తీవ్రంగా నష్టపోయిన గాజా ప్రజలను ఆదుకునేందుకు ప్రపంచ దేశాలు మానవతా సాయం చేసేందుకు ముందుకొస్తున్న విషయం తెలిసిందే. రోడ్డు, వాయు, సముద్ర మార్గాల ద్వారా ఆహారాన్ని అందజేస్తున్నాయి. ఈ నేపథ్యంలో అమెరికా విమానాలు జారవిడిచిన ఆహారం డబ్బాలను చేజిక్కుంచుకునేకి సముద్రంలోకి వెళ్లి 18 మంది ప్రాణాలు కోల్పోయారు. అందులో 12 మంది ఆహార డబ్బాలు పడి మరణించగా%ాా% మరో ఆరుగురు నీటి ప్రవాహానికి ప్రాణాలు విడిచారు. ఈ ఘటన ఉత్తర గాజాలోని బీచ్ లాహియా బీచ్‌లో చోటు చేసుకుంది. పాలస్తీనా ఆరోగ్యశాఖ అధికారులు ఈ విషయాన్ని వెల్లడించారు. ఈ ఘటనపై పెంటగాన్ స్పందించింది. మానవతాసాయం కింద పంపిన 18 బండిల్స్‌లో మూడు పారాచూట్‌లు పనిచేయలేదని తెలిపింది. దీంతో అవి నీటిలో పడిపోయాయని, వాటిని చేజిక్కించుకునేందుకు వెళ్లి ప్రాణాలు కోల్పోయినట్లు తెలిపింది. అయితే, మరణాలకు సంబంధించి ఎలాంటి సమాచారమూ లేదని పేర్కొంది. గాజా బీచ్‌లో సాయం జారవిడచడం, మృతులను తీరానికి చేరుస్తున్న వీడియోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

# ముగ్గురు దొంగల అరెస్టు


➤17 ద్విచక్ర వాహనాలు స్వాధీనం



**జీడిమెట్ల, నేటిధాత్రి:**
ద్విచక్ర వాహనాలను చోరీ చేస్తున్న ఇద్దరితోపాటు వారికి సహకరించిన మరో వ్యక్తిని కూడా జీడిమెట్ల పోలీసులు అరెస్టు చేసి, రిమాండ్‌కు తరలించారు. మంగళవారం జీడిమెట్ల పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బాలానగర్ ఏసీపీ జి.హనుమంతరావు, ఇన్‌స్పెక్టర్ పి.శ్రీనివాస్ రావు, డీఐ విజయ్ నాయక్ వివరాలను వెల్లడించారు. గాజులరామారం డివిజన్ నెహ్రూనగర్‌కు చెందిన గోగుల దేవసహాయం (27), మెదక్ జిల్లా.. ధర్మసాగర్ గ్రామానికి చెందిన రెడ్డి రమేశ్ (27) మధ్య కల్లు దుకాణంలో పరిచయం ఏర్పడింది. సులువుగా డబ్బులు సంపాదించేందుకు వీరిద్దరు ద్విచక్ర వాహనాల దొంగతనాలకు అలవాటు పడ్డారు. తాళం వేసి ఉన్న బైక్‌లను మారు తాళం చెవితో తాళం తీసి, చోరీలకు పాల్పడ్డారు. అనంతరం చోరీ చేసిన బైక్‌లను కళావతి నగర్‌కు చెందిన మన్నెరాజు (37)కు అప్పగించి డబ్బులు తీసుకుని జల్సాలు చేశారు. సోమవారం పోలీసులు వాహనాలు తనిఖీ చేస్తుండగా.. అనుమానాస్పద స్థితిలో దేవ సహాయం, రెడ్డి రమేశ్ కలిసి ద్విచక్ర వాహనంపై వెళ్తూ పోలీసుల కంటపడ్డారు. వీరిద్దరిని అదుపులోకి తీసుకున్నారు. వీరిని విచారించగా జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో 8 వాహనాలు, సూరారం పోలీస్ స్టేషన్ 4, జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ 1, నర్సాపూర్ పోలీస్ స్టేషన్ 1, కామారెడ్డి పోలీస్ స్టేషన్ 1, ఎల్లారెడ్డి పోలీస్ స్టేషన్ 1, మెదక్ పోలీస్‌స్టేషన్ 1., మొత్తం 17 ద్విచక్ర వాహనాలు చోరీ చేసినట్లు ఒప్పుకున్నారు. వీరు దొంగిలించిన బైకులను మన్నెరాజుకు విక్రయించగా.. మన్నెరాజు కామారెడ్డి జిల్లా లింగంపేటకు చెందిన బైక్ మెకానిక్ శివకుమార్ గౌడ్‌కు విక్రయించాడు. శివకుమార్, మన్నెరాజు వద్ద నున్న 17 బైక్‌లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

# ఆ నౌక ఎందుకు బ్రిడ్జ్‌ను ఢీకొట్టింది? ఆ రాత్రి ఏం జరిగింది?

**బాల్టిమోర్, నేటిధాత్రి:**
అమెరికాలోని బాల్టిమోర్ పోర్టు నుంచి బయలుదేరిన దాలీ సరుకు రవాణా నౌక.. ఫ్రాన్సిస్ స్కాట్ కీ బ్రిడ్జ్‌ను ఢీకొన్న విషయం తెలిసిందే. అయితే ఆ ప్రమాదం జరగడానికి గత కారణాలను అధికారులు అన్వేషిస్తున్నారు. బాల్టిమోర్ నుంచి శ్రీలంకకు 27 రోజుల్లో వెళ్లేందుకు ఆ నౌక రాత్రి 12.30 నిమిషాలకు పోర్టు నుంచి బయలుదేరింది. బయలుదేరిన కొన్ని క్షణాలకే ఆ నౌకలో పవర్ పోయింది. దీంతో సడెన్‌గా ఆ నౌక స్టీరింగ్ కంట్రోల్ తప్పింది. ఆ తర్వాత నౌకలో ఉన్న లైట్లు కూడా పోవడంతో పూర్తి అంధకారం ఏర్పడింది. నౌకలో ఉన్న ఎలక్ట్రానిక్స్ ఏవీ పనిచేయలేదు. ఇంజిన్ పవర్ శూన్యంగా మారింది. లంగర్‌కు లేకపోవడంతో.. ఆ నీటిలో అది ముందుకు కదులుతూ వెళ్లింది. పవర్ లేకపోవడం వల్ల దాన్ని ఆపడం కూడా అసాధ్యమైంది. సమస్యను పరిష్కరించేందుకు నౌకలో ఉన్న సిబ్బంది రకరకాల ప్రయత్నాలు చేశారు. పలుమార్లు అలారమ్ మోగించారు. కానీ ప్రయోజనం లేకుండాపోయింది. మళ్లీ నౌకను పోర్టుకు తీసుకువెళ్లేందుకు చాలా ప్రయత్నాలు చేశారు. నౌకలో ఉన్న ఎమర్జెన్సీ జనరేటర్‌ను స్టార్ట్ చేశారు. కానీ షిప్‌లో ఉన్న ఇంజిన్లు మళ్లీ స్టార్ట్ కాలేదు. ఆ సమయంలో నౌక పైలెట్లకు ఎటువంటి ఆలోచన తోచలేదు. ఆ తర్వాత మేడే కాల్ చేశారు. ప్రమాదం పొంచి ఉందని వార్నింగ్ ఇచ్చారు. బ్రిడ్జ్‌ను నౌక ఢీకొనే అవకాశం ఉందని హెచ్చరికలు చేశారు. స్టీరింగ్ తప్పిన షిప్ .. బ్రిడ్జ దిశగా దూసుకువస్తున్నట్లు ఓ ట్రాన్స్‌పోర్ట్ అధికారి ప్రకటించారు. బ్రిడ్జ్‌పై ట్రాఫిక్‌ను ఆపేందుకు ప్రయత్నించారు. వార్నింగ్ ఇవ్వడం వల్ల బ్రిడ్జ్‌పై చాలా వరకు వెహికల్ ట్రాఫిక్‌ను నియంత్రించారు. రెండు నిమిషాల వ్యవధిలోనే ట్రాఫిక్‌ను ఆపరేశారు. సుమారు 289 మీటర్ల పొడువున్న నౌక.. దాదాపు 2.4 కిలోమీటర్ల పొడుగు ఉన్న బ్రిడ్జ్ కాంక్రీట్‌ను ఢీకొన్నది. బలంగా నౌక ఢీకొనడంతో.. ఆ బ్రిడ్జ్ వెంటనే కూలిపోయింది. ఒక్కొక్క ముక్క విరిగిపడింది. పటాప్స్‌కో నదిపై ఉన్న వంతెన ఒక్కసారి కూలిపడింది. ఆ బ్రిడ్జ్‌పై పనిచేస్తున్న రిపేర్ సిబ్బందిలో ఆరుగురు అదృశ్యమయ్యారు. సుమారు 47 ఏళ్ల క్రితం బాల్టిమోర్ బ్రిడ్జ్‌ను ఓపెన్ చేశారు. సుమారు 30 వేల మంది స్థానికులు ప్రతి రోజు తమ పనుల నిమిత్తం ఆ బ్రిడ్జ్ దాటుతారు. కూలిన బ్రిడ్జ్ వద్దే మూడు వేల కంటేనర్లతో ఉన్న నౌక అక్కడే నిలిచిపోయింది. మేరీల్యాండ్ పోర్టు నుంచి గత ఏడాది దాదాపు ఏడున్నర లక్షల వాహనాలు వెళ్లాయి. ఆ పోర్టుపై సుమారు 15 వేల మంది ఉద్యోగులు ఆధారపడి ఉన్నారని అధ్యక్షుడు బైడెన్ తెలిపారు. నౌకలో సిబ్బంది ట్రాన్స్‌పోర్టు అధికారుల్ని హెచ్చరించడం వల్ల భారీ విపత్తు తప్పినట్లు ఆయన పేర్కొన్నారు.



# మిస్ యూనివర్స్ పోటీల్లో సౌదీ అరేబియా

# ఆ దేశ చరిత్రలోనే తొలిసారి




**దేస్క్, నేటిధాత్రి:**
ఇస్లామిక్ దేశం సౌదీ అరేబియా తాజాగా సంచలన నిర్ణయం తీసుకుంది. ఆ దేశ చరిత్రలోనే తొలిసారి అంతర్జాతీయ వేదికగా జరిగే అందాల పోటీల్లో పాల్గొనాలని నిర్ణయించింది. ఇందులో భాగంగానే ఫ్యాషన్ రంగంలో ఎంతో ప్రతిష్ఠాత్మకంగా భావించే మిస్ యూనివర్స్ పోటీల్లో పాల్గొనేందుకు సిద్ధమైంది. ఇందుకోసం రుమీ అల్కహ్తానీ అనే 27 ఏళ్ల అందాల భామను ఈ పోటీలకు ఎంపిక చేసింది. ఈ విషయాన్ని రూమీ సోషల్ మీడియా వేదికగా వెల్లడించింది. ఈ పోటీల్లో సౌదీ అరేబియా పాల్గొనడం ఇదే తొలిసారి అని, మిస్ యూనివర్స్ 2024 పోటీల్లో పాల్గొనడం గౌరవంగా భావిస్తున్నట్లు తెలిపింది. తాజా నిర్ణయంతో అంతర్జాతీయ వేదికగా జరిగే ఓ అందాల పోటీల్లో పాల్గొనే తొలి సౌదీ యువతిగా రూమీ నిలవనుంది. 73వ మిస్ యూనివర్స్ పోటీలు ఈ ఏడాది సెప్టెంబర్ 28న జరగనున్న విషయం తెలిసిందే. మెక్సికోలో ఈ పోటీలను నిర్వహించనున్నారు. ఇందులో సౌదీ అరేబియా తొలిసారి భాగస్వామ్యం కానుంది. మరోవైపు రియాద్ నగరానికి చెందిన రుమీ ఇప్పటికే పలు అందాల పోటీల్లో పాల్గొన్నారు. కొన్ని వారాల క్రితం మలేషియాలో జరిగిన మిస్ అండ్ మిసెస్ గ్లోబల్ ఏసియన్‌లోనూ ఆమె పాలుపంచుకున్నారు.

# భూమిని తాకిన బలమైన సౌర తుఫాన్ భూ అయస్కాంత క్షేత్రంలో అవరోధాలు..!

**దేస్క్, నేటిధాత్రి:**
అత్యంత శక్తిమంతమైన సౌర తుఫాన్ తాజాగా భూమిని తాకింది. గడిచిన ఆరేళ్లలో ఇంత బలమైన సౌర తుఫాన్ భూమిని తాకడం ఇదే తొలిసారి. ఈ తుఫాన్ ఫలితంగా భూ అయస్కాంత క్షేత్రంలో తీవ్ర అవరోధాలు తలెత్తాయని అమెరికా వాతావరణ సంస్థ తెలిపింది. ప్రస్తుతం ఈ సౌర తుఫాన్ చుట్టూ ఉన్న పరిస్థితులు బలహీనపడుతున్నాయని, తుఫాన్ మాత్రం ఒక మోస్తరు స్థాయిలో కొనసాగుతోందని వెల్లడించింది. ఈ సౌర జ్వాల వల్ల భూమిపై కొన్నిచోట్ల హై ఫ్రీక్వెన్సీ రేడియో కమ్యూనికేషన్లకు విఘాతం కలుగొచ్చని అమెరికా వాతావరణ సంస్థ అధికారులు చెప్పారు. సుదూరంలోని ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ టవర్లతో సంబంధాలను సాగించడానికి విమానాలు ఈ తరంగాలనే ఉపయోగిస్తుంటాయి. అయితే లోహ విహంగాల్లో చాలావరకు ఉపగ్రహ ట్రాన్స్‌మిషన్ వ్యవస్థను ప్రత్యామ్నాయంగా ఉపయోగిస్తుంటారు. ఈ సౌర తుఫాన్ వల్ల శాటిలైట్ సేవల సంస్థలు తమ ఉపగ్రహాల గమనాన్ని నిశితంగా పరిశీలించడం కష్టమయ్యే ప్రమాదం ఉంది. పవర్ గ్రిడ్లకు ఇబ్బందులు కలుగవచ్చు. ధ్రువ ప్రాంతాల్లో వర్ణరంజితమైన ఆరోరాలు కూడా ఏర్పడతాయని పరిశోధకులు చెబుతున్నారు. 11 ఏళ్లకు ఒకసారి సూర్యుడి అయస్కాంత తీరుతెన్నులు మారిపోతుంటాయి. ఈ కాలచక్రానికి అనుగుణంగా సౌర చర్యలు కూడా మార్పులకు లోనవుతుంటాయి. ప్రస్తుతం సౌర చర్యలు గరిష్ఠ స్థాయిలో కొనసాగుతున్నాయి. ఈ దశను 'సోలార్ మ్యాగ్జిమం'గా పేర్కొంటారు. ఈ కాలంలో భూ అయస్కాంత తుఫాన్‌లు ఉత్పన్నమవుతుంటాయి.



# ఈ ఆహారంతో అల్జీమర్స్ రిస్క్‌కు చెక్..!

వయసు పెరిగే కొద్దీ జ్ఞాపక శక్తి తగ్గడం, అల్జీమర్స్ సహా పలు వ్యాధుల ముప్పు పెరగడం ఆందోళన రేకెత్తిస్తుంటుంది. అయితే ఆరోగ్యకర జీవనశైలి, సమతులాహారంతో అల్జీమర్స్ సహా పలు వ్యాధుల ముప్పును నివారించవచ్చు.

ఆరోగ్యకర ఆహారం మెదడు ఆరోగ్యాన్నీ పదిలంగా ఉంచుతుంది. కచ్చితంగా ఈ ఆహారంతో వ్యాధులను నియంత్రించవచ్చనే హామీ లేకుననా నిర్థిష్ట ఆహార పదార్థాలతో అల్జీమర్స్ ముప్పును తగ్గించవచ్చని నిపుణులు పేర్కొంటున్నారు.

ఇక అల్జీమర్స్‌తో పాటు శారీరక ఆరోగ్యానికి ఈ ఆహార పదార్థాలను దైనందిన జీవితంలో భాగంగా చేసుకుంటే వయసు మీద పడే సమస్యను జాప్యం చేయడంతో పాటు దీర్ఘాయువు సొంతమవుతుందని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. ఇక అల్జీమర్స్ ముప్పునకు చెక్ పెట్టాలంటే ఈ ఆహార పదార్థాలను తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు..



ఫ్యాటీ ఫిష్ ,...బెర్రీస్‌జి..ఆకుకూరలు, కూరగాయలు...తృణధాన్యాలు, జీడిపప్పు, బాదం, వాల్‌నట్ పసుపు...బీన్స్, చిక్కుడు ...ఆలివ్ ఆయిల్...డార్క్ చాక్లెట్

# వర్కవుట్స్‌కు ముందు ఈ ఆహార పదార్థాలు బెస్ట్..!

వ్యాయామానికి ముందు మీరు ఏం తీసుకున్నారనేది మీ వర్కవుట్ సామర్థ్యం సహా పలు అంశాలపై ప్రభావం చూపుతుందని నిపుణులు చెబుతున్నారు. ఖాళీ కడుపుతో వర్కవుట్స్ చేయరాదని, ఫిట్‌నెస్ లక్ష్యాలను అందుకోవాలంటే వర్కవుట్స్ ముందు ఆరోగ్యకర ఆహారం తీసుకోవాలి. మంచి పోషకాహారం శరీరానికి ఉత్తేజం ఇవ్వడంతో పాటు వ్యాయామ సామర్థ్యాన్ని కూడా పెంచుతుంది.

కండరాలు దెబ్బతినే ముప్పును కూడా ఇది నివారిస్తుంది. ప్రీ వర్కవుట్ స్నాక్స్‌లో ప్రొటీన్, కార్బోహైడ్రేట్లు, కొవ్వుల మధ్య సమతూకం పాటించాలి. వీటి మధ్య సరైన బ్యాలెన్స్ పాటిస్తే శరీరానికి శక్తి సమకూరడంతో పాటు కండరాలు వృద్ధి చెందుతాయి.

ప్రీ వర్కవుట్ స్నాక్స్ కోసం పీనట్ బటర్‌తో యాపిల్, దానిమ్మ ఇతర సీడ్స్‌తో కూడిన పెరుగు, సబ్జా గింజలతో కొబ్బరి నీళ్లు, బాయిల్డ్ ఎగ్స్, బ్లాక్ కాఫీ వంటివి తీసుకోవచ్చు. ఇక వ్యాయామానికి ముందు



షుగర్, షుగర్ అధికంగా ఉన్న ఫుడ్స్, నూనె పదార్థాలు, ప్రొటీన్ షేక్స్ (వీటిని వర్కువట్స్ అనంతరం తీసుకోవచ్చు), డైరీ డ్రింక్స్, కార్బోహైడ్రేట్లు అధికంగా ఉన్న ఆహార పదార్థాలకు దూరంగా ఉండాలి.

# అరటి..ఆరోగ్య ప్రయోజనాలు అందించడంలో మేటి..!

బరువు పెరగాలనుకునేవారికి, ఆకలి తీర్చుకునేందుకు ఏ సమయంలోనైనా, ఎక్కడైనా సులభంగా తీసుకోదగిన అరటి పండు ఆరోగ్య ప్రయోజనాలనూ అందిస్తుందని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. అరటి పండు ఆరోగ్యకరమే కాకుండా పోషకాల గనిగా శరీరానికి తక్షణ శక్తిని సమకూరుస్తుంది. ఇందులో శరీరానికి అవసరమైన విటమిన్లు, మినరల్స్ సహా రోగనిరోధక శక్తిని మెరుగుపరిచే విటమిన్ సీ, మెదడు పనితీరుకు అవసరమైన విటమిన్ బీ6 లభిస్తుంది. బీపీని నియంత్రించి, గుండె ఆరోగ్యానికి మేలు చేసే పొటాషియం ఉంటుంది. ఇక జీర్ణ సమస్యలతో ఇబ్బందులు పడే వారికి అరటి పండు దివ్యౌషధమని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. అరటిలో ఉండే ఫైబర్ జీర్ణక్రియ సాఫీగా సాగేలా చూడటంతో పాటు కడుపుబ్బరం, వికారాలను తగ్గిస్తుంది. అరటిలో ఉండే గ్లూకోజ్, ఫ్రక్టోజ్, సుక్రోజ్ వంటి సహజసిద్ధమైన చక్కెరలు తక్షణ శక్తిని సమకూర్చడంతో పాటు వర్కవుట్స్‌కు ముందు, పర్ఫెక్ట్ స్నాక్‌గానూ ఈ వండర్ ఫ్రూట్ పనికొస్తుంది.



# వ్యాయామంతో తగ్గనున్న స్ట్రోక్ ముప్పు

మెదడుకు అకస్మాత్తుగా రక్త సరఫరాలో అడ్డంకులు ఏర్పడినప్పుడు స్ట్రోక్ ముప్పు తలెత్తుతుంది. రక్తసరఫరాలో బ్లాకేజ్ (ఇస్కిమిక్ స్ట్రోక్), బ్లీడింగ్ (హమరేజిక్ స్ట్రోక్) వంటి సమస్యలతో స్ట్రోక్ ముంచుకొస్తుంది. ఈ సందర్భాల్లో మెదడుకు ఆక్సిజన్, పోషకాల సరఫరా నిలిచిపోవడంతో మెదడు దెబ్బతినడం, మెదడు కణాలు దెబ్బతినడం జరుగుతుంది. స్ట్రోక్స్ ప్రాణాంతకమే కాకుండా దాని ప్రభావం మెదడు, శరీర అవయవాలపై తీవ్రంగా ఉంటుంది. ఇది స్ట్రోక్ ఎక్కడ తలెత్తింది, బ్రైన్ డ్యామేజ్ ఏ మేరకు జరిగిందనే దానిపై అది చూపే ప్రభావ తీవ్రత ఆధారపడి ఉంటుంది.

అయితే నిత్యం వ్యాయామం చేసేవారిలో అనేక ఆరోగ్య ప్రయోజనాలతో పాటు స్ట్రోక్ ముప్పును కూడా నివారించే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. ప్రతిరోజూ వ్యాయామం చేయడం ద్వారా మెదడు సహా శరీర భాగాలన్నింటికీ రక్తసరఫరా మెరుగుపడుతుంది. నిత్య వ్యాయామంతో స్ట్రోక్ ముప్పును తగ్గించే కారకాలను పరిశీలిస్తే..



- వ్యాయామంతో గుండె ఆరోగ్యం మెరుగు
- బరువు నియంత్రణ
- బీపీ నియంత్రణ
- అదుపులో మధుమేహం
- కొలెస్ట్రాల్ బ్యాలెన్స్
- రక్త సరఫరా మెరుగుదల
- వాపు ప్రక్రియకు చెక్
- ఒత్తిడి మటుమాయం
- నూతన కణాలతో రక్తసరఫరా మెరుగుదల

# తినరో భాగ్యము.. తర్బూజ!

ఈ వేసవిలో కూడా ఎండలు మండుతాయని వాతావరణ శాఖ అంచనాలు వేస్తున్నది. ఇంకేముంది.. వ్యాపారులు పందిళ్లు వేసుకుని మరీ షర్బత్‌లు, పండ్లరసాల అమ్మకాలు మొదలుపెడతారు. ఎన్నున్నా చల్లదనానికి తర్బూజకు సాటివచ్చే పండు లేదు అంటారు పోషకాహార నిపుణులు. మనం 'ఆహా' అంటూ ఆరగిస్తున్న ఎర్రెర్రటి, తియ్యతియ్యటి తర్బూజ శతాబ్దాలుగా ఎన్నో మార్పులకు లోనైంది.


అధ్యయనాల ప్రకారం తర్బూజ మూలాలు ఆఫ్రికా ఖండంలో ఉన్నాయి. అక్కడినుంచి మధ్యధరా దేశాలకు, ఇతర ఐరోపా ఖండ దేశాలకు చేరుకుంది. దక్షిణ ఆఫ్రికా దేశాల్లో పెరిగే సిట్రన్ మెలన్‌లను ఇప్పటి తర్బూజకు పూర్వీకులుగా భావిస్తున్నారు. పశ్చిమ ఆఫ్రికాలో దొరికే ఎగుసి మెలన్ మరో ప్రసిద్ధి తర్బూజ రకం. అయితే అక్కడి ప్రజలు పండు కోసం కాకుండా, విత్తనాల నిమిత్తం సాగుచేయడం ఆసక్తికరం. కాకపోతే తర్బూజ వన్య రకాలు కొంచెం చేదుగా ఉంటాయి. మళ్లీ తినబుద్ధికాదు. ఇంకొన్నేమో చప్పచప్పగా ఉంటాయి. అయినా సరే, ఆఫ్రికా ప్రజలు వీటి సాగును వదిలిపెట్టలేదు. నీళ్లు దొరకని సమయంలో భద్రంగా దాచుకున్న తర్బూజ రసాన్ని తాగి దాహార్తి తీర్చుకునేవారు. తర్వాత కాలంలో ఎంపికచేసిన కాయల విత్తనాలను సేకరించి.. ఇప్పుడు మనం తింటున్న తియ్యటి పండ్లుగా రూపాంతరం చెందించారు.

## వేల ఏండ్ల చరిత్ర..

ఈజిప్టు ప్రజలు తర్బూజను నాలుగువేల ఏండ్లకిందనే సాగు చేసినట్టు అక్కడి ప్రాచీన సమాధుల మీదున్న చిత్రాల్ని బట్టి తెలుస్తున్నాయి. అంతేకాదు సమాధుల్లో కూడా తర్బూజ ఆనవాళ్లు కనిపించాయి. మరణానంతర జీవిత ప్రయాణంలో తమ పూర్వీకులు దాహం తీర్చుకోడానికి పనికొస్తాయని అప్పటి ప్రజలు నమ్మేవాళ్లు. గ్రీకులు తర్బూజను 'పెపాన్' అని పిలుస్తారు. చిన్నపిల్లలకు గుండెపోటు వస్తే తర్బూజ తొక్కలను తల మీద ఉంచి చికిత్స చేసేవాళ్లు. గ్రీకులు తర్బూజను శరీరానికి చల్లదనాన్ని ఇచ్చే ఆహారంగా పరిగణించేవాళ్లు. ఈ విషయాన్ని ఇటలీకి చెందిన ప్లీని ది ఎల్డర్ తన 'హిస్టోరియా నేచురాలిస్' అనే పుస్తకంలో ప్రస్తావించాడు. తర్బూజ తెచ్చిన తగువు.. చల్లదనాన్ని ఇచ్చే తర్బూజ కేంద్రంగా రాజకీయాలు నడిచాయంటే మనం నమ్మలేం. 1856లో జరిగిన 'తర్బూజ దొమ్మీ' (వాటర్‌మెలన్ రాయట్) దీనికి మంచి ఉదాహరణగా నిలుస్తుంది. యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికాలోని కాలిఫోర్నియా నుంచి బయల్దేరిన ఓ రైలు ఆ ఏడాది ఏప్రిల్ 15న మధ్య అమెరికా దేశం పనామా రాజధానికి చేరుకుంది. ఇక్కడ దిగిన ప్రయాణికుల్లో ఒకరు దగ్గర్లో ఉన్న పండ్ల దుకాణానికి వెళ్లారు. ఓ తర్బూజ ముక్క తీసుకున్నారు. కానీ, డబ్బులు చెల్లించడానికి ససేమిరా అన్నారు. వ్యాపారి డబ్బులు అడగటంతో.. ఆ అమెరికా ప్రయాణికుడు తుపాకీ తీశాడు. వ్యాపారి ఆవేశంగా తన దగ్గరున్న కత్తితో దాడికి వెళ్లాడు. ఈ సంఘటన చివరికి స్థానికులు, అమెరికన్ ప్రయాణికుల గొడవగా మారిపోయింది. ఈ ఘర్షణలో కొందరు మరణించారు, ఇంకొంతమంది గాయాలపాలయ్యారు.

## పాలస్తీనా పతాకంపైనా

%పాలస్తీనా ప్రజలకు తర్బూజ ఓ స్ఫూర్తినిచ్చే శక్తిమంతమైన చిహ్నం.



ఇజ్రాయెల్- హమాస్ యుద్ధాల్లో తర్బూజ ఓ రాజకీయ సాధనంగా మారింది. పశ్చిమ ఆసియా దేశం ఇజ్రాయెల్ 1967లో పాలస్తీనాకు చెందిన వెస్ట్‌బ్యాంక్, గాజా ప్రాంతాలను అదుపులోకి తెచ్చుకుంది. ఆ ప్రాంతాల్లో ప్రజలు పాలస్తీనా జెండా ఎగరేయకుండా నిషేధం విధించింది. దీంతో పాలస్తీనా ప్రజలు తమ జెండా రంగులైన ఎరుపు, నలుపు, తెలుపు, ఆకు పచ్చకు దగ్గరగా ఉండే తర్బూజ చిత్రాన్ని జెండాగా ఉపయోగించారు. ఇప్పుడు హమాస్- ఇజ్రాయెల్ దాడుల సందర్భంగా సోషల్ మీడియాలో 'తర్బూజ' పాలస్తీనాకు సంకేతంగా చక్కర్లు కొడుతున్నది. ఇలా, ఎన్నో పోషకాలతో నిండిన తర్బూజ చరిత్రపైనా తనదైన ముద్ర వేసింది.

## అనేక పోషకాలు

**తర్బూజలో 92 శాతం నీరే ఉంటుంది. పండుగా తిన్నా, జూస్ తాగినా తాజాదనాన్ని, ఉత్తేజాన్ని ఇస్తుంది.**

**విటమిన్-ఎ, సి పుష్కలంగా ఉంటాయి. రోగ నిరోధక శక్తిని, కంటిచూపును మెరుగుపరుస్తాయి. మంచి పోషణను అందిస్తాయి.**

**ఇందులో ఉండే లైకోపీన్ ఆరోగ్యకర కొలెస్ట్రాల్‌ను పెంచుతుంది. రక్తపోటును అదుపులో ఉంచుతుంది.**

**తియ్యగా ఉన్నప్పటికీ తర్బూజలో క్యాలరీలు, కొవ్వులు తక్కువ. కాబట్టి బరువు, ఇతర సమస్యలను పట్టించుకోకుండా తినేయొచ్చు.**

**జీర్ణవ్యవస్థకు మేలుచేస్తుంది. మలబద్ధకాన్ని నివారిస్తుంది.**

**హైడ్రేటింగ్ గుణాలు ఉంటాయి కాబట్టి, తర్బూజ చర్మం ఆరోగ్యానికి ఎంతో మంచిది.**

**కొన్ని అధ్యయనాలు ఇది క్యాన్సర్‌ను నివారించగలదని పేర్కొన్నాయి. తర్బూజ శక్తి సామర్థ్యాలపై మరిన్ని అధ్యయనాలు జరుగుతున్నాయి.**

# ఈ ఆహారంతో ఫ్యాటీ లివర్ ముప్పునకు చెక్



ఆధునిక జీవనశైలితో మద్యం సేవించే వారితో పాటు మద్యం తీసుకోని వారిలోనూ (నాన్ ఆల్కహాలిక్ ఫ్యాటీ లివర్ డిసీజ్) ఫ్యాటీ లివర్ సమస్య పెరుగుతుండటం ఆందోళన రేకెత్తిస్తోంది. లివర్‌లో అధికంగా కొవ్వు పేరుకుపోవడం ద్వారా ఈ సమస్య ఉత్పన్నమవుతుంది. ఈ పరిస్థితి నివారించడం, నియంత్రించడంలో ఆహారం కీలక పాత్ర పోషిస్తుంది.

ఫ్యాటీ లివర్ వ్యాధి ముప్పును తగ్గించేందుకు ఆరోగ్యకర ఆహారాన్ని జీవనశైలిలో భాగం చేసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. ఈ ఆహారంలో ముఖ్యంగా పాలకూర వంటి యాంటీఆక్సిడెంట్లు, విటమిన్ సీ వంటి విటమిన్స్, మెగ్నీషియం వంటి మినరల్స్ అధికంగా ఉండే ఆకుకూరలు అధికంగా తీసుకోవాలి.

ఇవి లివర్‌లో ఇన్‌ఫ్లమేషన్‌ను తగ్గించడంతో పాటు శరీరంలో ఆక్సిడేటివ్ స్ట్రెస్‌ను నియంత్రిస్తాయి. ఇక ఒమేగా 3 ఫ్యాటీ ఆమ్లాలు అధికంగా ఉండే సాల్మన్, మాకెరెల్, సార్డినెస్ వంటి ఫ్యాటీ ఫిష్‌లు లివర్‌లో ఫ్యాట్ లెవెల్స్, ఇన్‌ఫ్లమేషన్‌ను తగ్గిస్తాయి. ఒమెగా 3 ఆమ్లాలు గుండె ఆరోగ్యానికి కూడా మేలు చేస్తాయి. ఇక ఒలెరుపిన్ వంటి శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్స్ పుష్కలంగా ఉండే ఎక్స్‌ట్రా వర్జిన్ ఆలివ్ ఆయిల్ కూడా లివర్ ఇన్‌ఫ్లమేషన్‌ను తగ్గిస్తాయి. ఇక ఈ పది ఆహారాలను డిన్నర్‌లో తీసుకోవడం ద్వారా ఫ్యాటీ లివర్‌ను నియంత్రించవచ్చు..

**ఆకుకూరలు ఫ్యాటీ ఫిష్ ఆలివ్ ఆయిల్ నట్స్, సీడ్స్ అవకాడో వెల్లుల్లి బెర్రీస్‌జి గ్రీన్ టీ పసుపు తృణధాన్యాలు**

# ఫోలేట్.. తీసుకుంటున్నారా?

ఫోలేట్‌ను విటమిన్ బి9 అని కూడా పిలుస్తారు. రోజువారీ పనులు, గర్భిణిగా ఉన్న సమయంలో పిండం అభివృద్ధిచెందడంలో, తల్లి రక్తంలో హిమోగ్లోబిన్ స్థాయులు తగినమోతాదులో ఉండటంలో ఫోలేట్ కీలకపాత్ర పోషిస్తుంది. ఇది తక్కువగా ఉంటే నాడులకు సంబంధించిన రుగ్మతలు వస్తాయి. మెదడు పనితీరు మందగిస్తుంది. ఫోలేట్ వివిధ ఆహార పదార్థాల నుంచి సహజంగానే లభిస్తుంది. ఇక విటమిన్ సప్లిమెంట్లు, ఫోర్టిఫైడ్ ఆహారాల్లో మాత్రం దీన్ని ఫోలిక్ యాసిడ్ రూపంలో జతచేస్తారు. అయితే, సహజమైన ఫోలేట్‌లా కృత్రిమ ఫోలిక్ యాసిడ్ శరీరంలో కలిసిపోదని కొందరి అభిప్రాయం.

కాబట్టి మనం తినే ఆహారంలోనే ఫోలేట్ ఎక్కువగా ఉన్నవాటిని ఎంచుకోవడం మంచిది. పాలకూర, తోటకూర, అవకాడో, పచ్చిబటాణీలు, బ్రసెల్స్ స్ప్రౌట్స్, బ్రకోలి, ఆవకూర, టమాటాలు, నారింజ, పల్లీలు, అంగూర్లు, పొప్పడి, అరటి పండ్లు, పచ్చసొనతో కూడిన గుడ్లు, జంతు మాంసంలో తినదగిన అవయవాలు (ఆర్గాన్ మీట్స్)



మొదలైన వాటిలో ఫోలేట్ దొరుకుతుంది. అయితే సేంద్రియమైనవి, హానికరమైన పురుగుమందుల అవశేషాలు లేని పదార్థాలు ఎంచుకోవాల్సి ఉంటుంది.




# కార్యకర్తలే కంచుకోటలు!











**హైదరాబాద్, నేటిధాత్రి:**
ఇంటికొచ్చిన వాళ్లంతా ఇష్టులుకాదు..గడప తొక్కిన వాళ్లంతా బంధువులు కాదు. రాజకీయాలలో శాశ్వత మిత్రుల లేరు. శాశ్వత శత్రువులు లేరు. కాని కార్యక్తలు మాత్రమే హితులు. పార్టీకి పట్టుగొమ్మలు. వాళ్లే బంధువుల. వాళ్లే కంచుకోటలు. వచ్చేవాడెప్పుడూ అవకాశవాదే...ఎప్పుడు వెళ్లిపోదామా? అని దారి వెతుక్కునేవాడే..అందుకే గేట్లు తెరిస్తే వస్తున్నవారు..ఎవరు చేర్చుకోవాల్సిన వారు ఎవరు? అన్నది కూడా కాంగ్రెస్ పార్టీ , ముఖ్యంగా రేవంత్ రెడ్డి ఆలోచించుకోవాలి. దానికితోడు ఘర్ వాపసీ అంటే, కాంగ్రెస్‌లో అన్యాయం జరిగి, న్యాయం జరగదని వెళ్లిన వారిని రమ్మని అక్కున చేర్చుకోండి. కాని కాంగ్రెస్‌లో పదువులు అనుభవించి, ఆధిపత్యం చెలాయించి, గత పదేళ్లుగా పార్టీకి దూరం జరిగిన వాళ్లతో ఒరిగేదేమీ వుండదు. కుటుంబంలో తగాదాలున్నంత మాత్రాన బంధాలు చెదిరిపోవు. కాకపోతే కొంత కాలం కలతలుంటాయి. కాని మొత్తానికే తెగదెంపులు చేసుకొని వెళ్లినవారిని రమ్మని పిలిస్తే వచ్చేవారు చుట్టపు చూపుగాళ్లే..అందువల్ల గేట్లెత్తే ముందు కాంగ్రెస్ పార్టీ నాయకుల అభిప్రాయాలు తీసుకోండి. వారి సూచనలు పరిగణలోకి తీసుకోండి. ఏ నియోజకవర్గ స్దాయి నాయకుడు వచ్చినా, సంబంధిత ప్రాంత శ్రేణులతో పార్టీ ఆలోచనలు పంచుకోండి. లేకుంటే పదేళ్లపాటు ప్రతిపక్షంలో కూడా జెండా మోసిన శ్రేణుల్లో నిస్తేజం నింపకండి. పక్క పార్టీ నుంచి వచ్చిన వాళ్లెవరు తమ అనుచరుల కోసం పనిచేస్తారేగాని, అసలు కాంగ్రెస్ శ్రేణుల మేలు కోరరు. ఎందకంటే అసల్కైన శ్రేణులు ఏ నాయకుడికి అణిగి మణిగి వుండరు. వారిలో ఆత్మాభిమానం వుంటుంది. పార్టీపై పట్టు వుంటుంది. నాయకులతో సాన్నిహిత్యం వుంటుంది. అది కొత్తగా వచ్చిన వారికి నచ్చదు. వారి ముందు కార్యకర్తలు మాట్లాడితే సహించరు. వారి సూచనలు ఏ విషయంలోనూ కొత్తగా వచ్చిన వారు పరిగణలోకి తీసుకోరు. తీసుకుంటున్నట్లు నటించినా వారికి విలువ ఇవ్వరు. ఇది ఎప్పటికైనా కాంగ్రెస్‌కు మంచిది. పదేళ్ల తర్వాత ప్రజలు మార్పు కోరుకున్నారు. అందుకు పార్టీ శ్రేణులు ఎంతో కష్టపడ్డారు. ఇల్లిల్లు తిరిగి ప్రచారం చేశారు. ఎన్నికల వేళ ఆకలికి కూడా ఓర్చుకున్నారు. తమ నాయకులు గెలవాలని కోరుకున్నారు. వారి కోసం త్యాగాలు చేశారు. గెలిచిన నియోజక వర్గాలలో వారికి గుర్తింపు వుంటుంది. కాని ఓడిపోయిన నియోజకవర్గాలలో వలస నాయకులు వస్తే అసల్కైన నాయకులను దూరం పెడతారు. వారి మనోభావాలు దెబ్బతీస్తారు. చివరికి అసల్కైన కార్యకర్తలనే టార్గెట్ చేస్తారు. ఇక ఘర్ వాపసీ నాయకుల మూలంగా ఈ పదేళ్లలో తయారైన నాయకులకు గౌరవం వుండదు. గతంలో ఆ నేత పార్టీ మారినప్పుడు వారి వెంట వెళ్లని నేతలను ఇప్పుడు వేధింపులకు గురిచేస్తారు. ప్రతి సమస్య పార్టీ దాకా రాకపోవచ్చు. జిల్లా స్థాయిలో కార్యకర్తలకు న్యాయం జరక్కపోవచ్చు. కొత్తగా వచ్చిన వారి ఆధిపత్యం ముందు కార్యకర్తలు తల దించుకోవాల్సిరావొచ్చు. ఇలా అనేక సమస్యలు పార్టీకి ఉరితాళ్లుగా మారుతాయి.

తెలంగాణ వచ్చిన తర్వాత గత బిఆర్ఎస్ ప్రభుత్వానికి పదేళ్లుగా వ్యతిరేకంగా పోరాటం చేసిన వాళ్లే నిజమైన కాంగ్రెస్ పార్టీ సైనికులు. అలాంటివారిని ప్రోత్సహించండి. గత శాసన సభ ఎన్నికల్లో ఎలాగైనా పార్టీ గెలిచి తీరాలన్న కసితో పార్టీలో ఎవరికి టికెట్లు ఇచ్చినా కార్యకర్తలు సర్దుకుపోయారు. పార్టీ గెలుపుకు సహకరించారు. ప్రచారం చేశారు. గెలిపించారు. ఇప్పుడు ఓడిపోయిన వారి నియోజకవర్గాలలో కొత్తవారిని తెచ్చి కార్యకర్తల నెత్తిమీద పెడితే, వాళ్లు అణిచివేయబడతారు. వేలివేయబడతారు. మనోవేధను గురౌతారు. కాంగ్రెస్ పార్టీ గేట్లు తెరిస్తే బిఆర్ఎస్ ఖాళీ అవుతుందేమో! కాని అందులోనూ బిఆర్ఎస్ వర్గం ప్రత్యేకంగా తయారౌతుంది. వారి గ్రూపుకు కొంత కాలమైతే ఎవరైనా తలొగ్గాల్సివస్తుంది. అంతే కాకుండా పదేళ్ల కాలంలో ఏ నాయకులతో పోరాటం చేశారో వాళ్లే తమ నాయకులు కావడం ఏ కార్యకర్త జీర్ణించుకోలేదు. ఏ నాయకుల్కైతే కార్యకర్తలను జ్కెలు పాలు చేశారో ఆ నాయకుల కింద పనిచేయాలంటే కాంగ్రెస్ శ్రేణులు ముందుకు రాకపోవచ్చు. ఏ నాయకుల్కైతే కాంగ్రెస్ కార్యకర్తలను చిత్రహింసలకు గురిచేశారో వాళ్ల ముందు మళ్లీ పార్టీలో చేతులు కట్టుకొని నిలబడాలంటే ఇష్టపడకపోవచ్చు. దాంతో కరుడుగట్టిన కాంగ్రెస్ కార్యకర్తలు కూడా పక్క చూపులు చూడొచ్చు. పార్టీని వీడి ఇతర పార్టీలలో నాయకులు కావొచ్చు. అప్పుడు అదే నియోజక వర్గంలో కొత్త తలనొప్పి కావొచ్చు. అయినా కరుడుగట్టిన కార్యకర్తలను వదులుకునే ప్రయత్నం కాంగ్రెస్ ఎప్పటికీ చేయొద్దు. పదేళ్ల పాటు ఎలాంటి లాభాపేక్ష లేకుండా పనిచేశారు. అనేక త్యాగాలు చేశారు. వారిని ముందు పరిగణలోకి తీసుకోండి. వారికి మేలు చేసే కార్యక్రమాలు చేయండి. వారికి ప్రభుత్వం తరుపున అందే ప్రోత్సాహకాలు అందించండి. పదవులు కట్టబెట్టండి. పార్టీ పదవులను ప్రకటించండి. పార్టీలో ఎక్కడికక్కడ యంత్రాగాలకు పెద్ద పీట వేయండి. పార్టీ నిర్మాణం చేపట్టండి.

పచ్చగున్న చోట చోటు వెత్తుక్కునే అవకాశవాదలు, స్వార్ధపరులు చాలా మంది వుంటారు. నిన్నటి దాకా ఏ నాయకులన్కైతే విమర్శించారో వాళ్లు పార్టీలో చేరితే సచ్చీలురు కాలేరు. వారు చేసిన అరాచాకాలు సమసిపోవు. వారు ఆర్జించిన అక్రమార్జనల ఆరోపణలు ఆగిపోవు. ఏ నోటితో తిట్టారో ఆ నోటితోనే ఆ నాయకులను పొగడం సరైంది కాదు. కొత్త నాయకులను తయారు చేయండి. కొత్త తరం తీసుకురండి. కొత్త నీరు పేరుతో పాత నాయకులకు పెద్ద పీట వేయకండి. యువతరం నాయకత్వాలను ప్రోత్సహించండి. మరో దశాబ్దానికి దిక్సూచీ కావాల్సిన నేతలను తయారు చేయండి. అంతే కాని పాత చింత కాయపచ్చడి లాగా అక్కడ కాకపోతే ఇక్కడ, ఇక్కడ కాకపోతే అక్కడ నీడ కోసం పాకులాడే వారికి అవకాశం ఇవ్వకండి. దారిని అసలు దరి చేయనీయకండి. ద్వారాలు తెరవాల్సిన అవసరం లేదు. కొత్త తరాన్ని ఆహ్వానించండి. విద్యార్ధి రాజకీయాలలో చురుగ్గా వున్నవారిని ప్రోత్సహించండి. సమాజంలో చ్కెతన్యం తీసుకొచ్చేలా వారికి శిక్షణలివ్వండి. నాయకత్వ లక్షణాలు ఎలా వుండాలో తర్ఫీదులివ్వండి. పదేళ్ల పాటు ప్రజలకు సేవ చేస్తూ, పార్టీ కోసం కష్టపడుతున్నవారిని గురించి, వారికి రేపటి తరం నాయకులుగా మలచండి. వారిని పక్కన పెట్టి, కారును ఖాళీ చేయాలని హస్తం గూటిలో అక్రమార్కులకు చోటు కల్పించకండి. నాయకులతో పార్టీలు బలపడతా యనుకుంటే భ్రమ. ఎందుకంటే ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్‌ను ఎదిరించి గెలిచిందంతా కొత్త తరం నాయకత్వమే..అలాగే బిఆర్ఎస్ తయారు చేసింది నూతన నాయకత్వానే.. ఇప్పటికీ వారసత్వ వాసనలు పోని కాంగ్రెస్‌లో కొత్త తరం కుటుంబాలకే పరిమితమైతే కార్యకర్తలకు గుర్తింపేది. వారి పదవులకు భరోసా ఏది? కార్యకర్తలను కడుపులో పెట్టుకొని చూసుకోవాల్సిందిపోయి, మళ్లీ కొత్త నాయకులకు బానిసలు చేయకండి. నాయకులు ఎప్పుడూ స్వార్ధపరులే. ఏ స్వార్ధం తెలియని వాళ్లే శ్రేణులు. ఓవైపు నిత్యం పార్టీ జెండా మోస్తూ, తన కూలీ పని తాను చేసుకుంటూ, తాను రేషన్ బియ్యం తింటూ, సంపాదించిన దానిలో పార్టీకి తన తాహతకు మించి ఖర్చు చేసే త్యాగజీవి కార్యకర్త. ఏ నాయకుడి ముందు చేయి చాచడు. ఏ నాయకుడు తనకు సాయం చేయమని వేడుకోడు. ప్రభుత్వ పరంగా అందే వాటిని కూడా ముందు ప్రజలకు చేరాలని కోరుకునే నిస్వార్ధసేవకుడు కార్యకర్త. అలాంటి కార్యకర్తల మీద పెత్తనానికి అవకాశవాదులను తెచ్చిపెట్టకండి. ఇప్పటికైనా కార్యకర్తకు స్వేచ్ఛను ప్రసాదించండి. వారికి కూడా గుర్తింపు నివ్వండి. ఏ పార్టీకైన కష్టకాలంలో నిలబడేది కార్యకర్తే...పారిపోయేది నాయకుడే..వచ్చిపోయేవాళ్లు ఎప్పుడూ తన పనులు చక్క దిద్దుకుంటరే గాని, పార్టీని చక్కదిద్దే బాధ్యత తీసుకోరు. జేజేలకు మాత్రం కార్యకర్తలు వినియోగించుకుంటారు. ఇంటికొస్తే ఉప్మా పెట్టి జేజేలు కొట్టించుకుంటారు. కార్యకర్తలు గడపదాటగానే బూతు పురాణం మొదలుపెడతారు..ఇదీ అద్దె నేతల, వలసవాదుల తీరు..అందుకు అసలు సిసలు కాంగ్రెస్ నేతలకే ప్రాదాన్యతలివ్వండి. పార్టీని పది కాలాల పాటు కాపాడుకోండి.



చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేంద్రరావు
9063524196, 9908658888

మీరు మన నేటిధాత్రిలో
ఈ వార్తను వినడానికి,
చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి


**Printed, Published & owned by Katta Raghavender Rao,** Printed at S.V. Offset Printers, H.No. 7-1-133/3, Opp.New Bus Stand, Laxmipuram,Hanamkonda, Warangal Urban-506001. Telangana State. & Published from, H.No 7-1-133/3. Opp New Bus Stand, Laxmipuram, Hanamkonda, Warangal Urban-506001. Telangana State.
**Editor : Katta Raghavender Rao, RNI No. AP TEL 2005/15537. E-mail :** netidhatrisv@gmail.com Cell : 9908658888, 8297779999